# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 08 ఏప్రిల్ 2023


## పుల్లంపేటలో జగనన్నే మా భవిష్యత్తు



**పుల్లంపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

పుల్లంపేట మండల కేంద్రం లోని పుల్లంపేట దళితవాడలో వైఎస్ఆర్ కాంగ్రెస్పార్టీ ప్రతిష్టాత్మ కంగా శుక్రవారం నుంచి తలపెట్టిన జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంను వైఎస్ఆర్సిపి నాయకులు కొల్లం గంగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి జగనన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి విచారిస్తూ ప్రజల నుంచి సమాచార సేకరణ కార్యక్రమాన్ని చేపడుతూ ఇంటింటికి స్టిక్కర్ అతికించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. జగనన్న చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియపరుస్తూ వారినుంచి సూచనలు, సలహాలను తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లం గంగిరెడ్డితో పాటు స్థానిక సర్పం చ్ శ్రీనివాసులరెడ్డి, జడ్పిటిసి రామనాథం, పార్థసారధి, అనంతయ్యగారిపల్లె కుమార్రెడ్డి, దళవాయిపల్లె మల్లికార్జునరెడ్డి, మూరి శంకర్రెడ్డి, అప్పయ్యరాజు పేట ముస్తాక్, మడగలం శ్రీనివాసులు, అనంతంపల్లె హరినాథ్రెడ్డి, టి.కమ్మపల్లె చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే నవ్యాంధ్ర భవిష్యత్తు



జగనన్నే మాభవిష్యత్తు కార్య క్రమంలో బ్యాగులను ఆవిష్కరిస్తున్న దశ్యం

**పీలేరు, ఏప్రిల్7 ప్రభాతవార్తః**

నవ్యాంధ్ర ప్రదేశ్ భవిష్యత్తు సీఎం జగన్మోహన్రెడ్డితోనే సాధ్యం అని పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్బాషా అన్నారు. పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఆయన జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దాదాపుగా పూర్తిచేసిన ఘనత సీఎం జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. నవరత్నాల పేరిట రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ అమలు చేయడం లేదని పార్టీలు కులమతాలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కడప గిరిధర్రెడ్డి, మండల కన్వీనర్ దండు జగన్మోహన్రెడ్డి,ఎంపీ పీఆర్వో ఉదయ్,మాజీ ఎంపీపీలు, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాళీయ మర్ధనా అలంకారములో శ్రీ కోదండరామస్వామి



**ఒంటిమిట్ట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం కాళీయమర్ధనాలంకాములో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది. భజన బృందాలు భజనలు, కోలాటాలు ఆడుతుండగా స్వామివారు పురవీధుల్లో విహరించారు. వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటల నుండి స్నపన తిరుమంజనం వేడుకగా ప్రారంభమైంది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఊంజల్సేవ వైభవంగా జరగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనం పై స్వామివారు దర్శనం ఇవ్వనున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ధనుంజయులు భక్తులు పాల్గొన్నారు.

**అశ్వవాహనంపై శ్రీ కోదండరామస్వామి దర్శనం :**

ఒంటిమిట్ట కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సల్లో బాగంగా శుక్రవారం రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై స్వామి వాకి వాహన సేవ ప్రారంభమైంది. వాహన సేవ ముందు భక్తజన బృందాలు చెక్క భజనలు, అడుగునా కర్పూరహారతలు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనం అధిష్టించి భక్తులకు కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తున్నారు. తమ నామ సంకీర్తనతో కలిదోషాలకు దూరంగా ఉండమని ప్రభోదిస్తున్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్బాబు,ప్రత్యేక ఆదికారి విజయలక్ష్మి, ఏఈఒ గోపాలరావు, వెంకటేశ్వయ్య, సుబ్రమణ్యం, ధనుంజయ తదితరులు పాల్గోన్నారు.

**8న చక్రస్నానం**

శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయ.

**9న పుష్పయాగం**

శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఆదివారం సాయంత్రం 6 నుండి రాత్రి 9.00 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు

## సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే

**రాయచోటి పట్టణంలోని 30,31 వార్డులలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 30, 31 వార్డులలో నాయబ్ సాబ్ వీధి, బీరాన్ సాబ్ వీధులలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష , స్థానిక ప్రజా ప్రతినిధులుతో కలసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వార్డులలోని వీధులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గృహసారధులు, వాలంటీర్లతో కలసి ప్రతి గడపకు శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ప్రజా మద్దతు కోసం ఐదు ప్రశ్నలను అడిగి సమాధానాలను రాబట్టి ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేశారు. టీడీపీ సర్కార్కు, వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాలను ఆ కుటుంబ సభ్యులకు వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని చదివి శ్రీకాంత్ రెడ్డి వినిపించి, తర్వాత కరపత్రాన్ని వారికి అందచేశారు. ప్రజా మద్దతు పుస్తకంలో ప్రజా సర్వేకు సంబంధించి ఐదు ప్రశ్నలు ఉన్న స్లిప్పుపై కుటుంబ పెద్ద పేరు, ఫోన్ నంబర్ నమోదు చేశారు. ఇంతకు ముందు పాలనతో పోల్చుకుంటే జగనన్న పరిపాలనలో మీకు, మీ కుటుంబానికి మంచి జరిగిందా, మన రాష్ట్రంలో ప్రతి ప్రాంతానికి, ప్రతి సామాజిక వర్గానికి, ప్రతి కుటుంబానికి గతంలో కంటే జగనన్న పాలనలో ఎక్కువ మంచి జరిగిందా?, గత ప్రభుత్వంలో కన్నా జగనన్న ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పింఛన్, అమ్మ ఒడి, ఆసరా, చేయూత లాంటి అనేక పథకాల ద్వారా డబ్బులను నేరుగా మీ అకౌంట్లో వేయడం లేదా వలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా మీ చేతికి అందించడం బాగుందా, నేడు మన జగనన్న పాలనలో అమలు చేస్తున్న అనేక సంక్షేమాభివృద్ధి పథకాలను భవిష్యత్తులో కూడా కొనసాగించాలని కోరుకుంటున్నారా?, జగనన్న పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలును కొనసాగించడానికి మీరు జగనన్నపై నమ్మకం ఉంచి మద్దతు ఇస్తారా? అని ఇంటింటా ప్రజలను శ్రీకాంత్ రెడ్డే స్వయంగా అడిగి ప్రజల నుంచి వచ్చిన సమాధానాలును నమోదు చేశారు. ప్రభుత్వానికి మద్దతు తెలిపిన వారి ఇంటి తలుపునకు సీఎం వైఎస్ జగన్ ఫొటోతో కూడిన స్టిక్కర్ అతికించేందుకు అనుమతిని కోరి, వారి ఇంటి తలుపునకు స్టిక్కర్ ను, అదే రీతిలో మొబైల్ ఫోన్కు స్టిక్కర్ ను శ్రీకాంత్ రెడ్డి స్వయంగా అతికించి ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, షబ్బీర్, ఆసీఫ్ అలీఖాన్, ఫయాజ్ అహమ్మద్, గౌస్ ఖాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, పల్లా రమేష్, సుగవాసి శ్యామ్, అన్నా సలీం, జిన్నా షరీఫ్, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, జానం రవీంద్ర యాదవ్, జయన్న నాయక్, భాస్కర్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, అల్తాఫ్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,రియాజుర్ రెహమాన్, కొత్తిమీర ప్రసాద్, ఆర్ట్స్ శంకర్, కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి, ఖాదర్ వలీ , ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ, దేవేంద్ర, జావీద్, అమీర్, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## గత, ప్రస్తుత ప్రభుత్వాల పాలనలో వ్యత్యాసాలు వివరిస్తాం..

**- 14 రోజులు ఇంటింటి ప్రచారం.. - మంత్రి అంజాద్బాషా, మేయర్ సురేష్బాబు..**



**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

ఇప్పటి వరకు ఎవరూ చేయని విధంగా వైసీపీ తరుపున రాష్ట్ర ప్రజలతో మమేకమై ఒక భారీ కార్యక్రమం జగనన్నే మా భవిష్యత్తు శుక్రవారం 7వ తేదీ నుంచి ప్రారంభించినట్లు ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్బాషా పేర్కొన్నారు. శుక్రవారం కడపలోని 27వ డివిజన్ గౌస్నగర్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రారంభించారు. విలేకరుల సమావేశంలో మంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్బాబు, డిప్యూటీ మేయర్ సయ్యద్ ముంతాజ్బేగం, సాంఘిక సంక్షేమ శాఖ ఛైర్మన్ పులి సునీల్కుమార్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ యానాదయ్య, వైకాపా నాయకులు అఫ్జల్ఖాన్, డా.సొహైలేలు జగనన్నే మా భవిష్యత్తు ప్రచార పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రకారం చారిత్రాత్మకమైనది, అసాధారణమైనదన్నారు. వైసీపీ కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. రెండు వారాల వ్యవధిలో ఈనెల 7 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలో మొత్తం 1.60కోట్లు కుటుంబాలకు విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 7లక్షల మంది ప్రధాన, కింది స్థాయి కార్యకర్తలు తమ పదాతిదళంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రనజలకు అందించిన సంక్షేమం, పాలన విధి విధానాల తేడాను ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంతో పోల్చి ప్రజలకు తెలియజేయడమేనని తెలిపారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థతో పాటు కార్పొరేటర్లు, ఇన్ఛార్జిలు వారిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తారని తెలిపారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే ప్రచార నినాదం ప్రజల నుంచి వచ్చిందని, ఆ నినాదాన్ని ఈ కార్యక్రమంలో ప్రధానాంశంగా పెట్టామని వివరించారు. ప్రతిపక్షాల పేరుతో వికృత చేష్టలకు ఒడిగట్టి, విష ప్రచారంతో జగన్ సంక్షేమ రథానికి అడ్డుపడే ప్రయత్నం, కుట్రలు చేస్తున్న దుష్ట శక్తులకు ఈ కార్యక్రమం తగిన గుణపాఠం చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా నగర అధ్యక్షుడు నారపరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు జమాల్వల్లీ, బాబు, ఆర్.వి. రమణ, జహీర్, నాగేంద్రారెడ్డి, సంపత్కుమార్, డా.శివ నాయక్, ఆరీఫ్. ఆరీఫుల్లా, బాలకృష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, భాస్కర్ వర్మ, తోట కృష్ణ, ఏఎం కిరణ్, గోపాలకృష్ణ, మునిరెడ్డి, మల్లీ, మనోజ్, టీపీ వెంకట సుబ్బయ్య, పత్తి రాజేశ్వరి, పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాను సారా రహితం చేద్దాం

**అందరూ సమిష్టిగా కృషి చేయండి : ఎస్పీ హర్షవర్ధన్ రాజు**



**రాయచోటి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

అన్నమయ్య జిల్లాను అందరి సమిష్టి కృషితో సారా రహితం చేద్దామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు ఎస్ఈబీ అధికారులతో ఎస్పీ హర్షవర్ధన్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సారా అక్రమ తయారీ మరియు అక్రమ రవాణా తగ్గుముఖం పట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. నాటు సారా అక్రమ తయారు చేయకుండా మరియు అక్రమ రవాణా చేయకుండా ఉండే విధంగా ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని జిల్లా ఎస్పీ అధికారులు ఆదేశించారు. నాటు సారా తాగడం వలన కలిగే ఆరోగ్య సమస్యల గురించి మరియు నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నాటు సారా అక్రమ తయారీ మరియు రవాణాపై ముందస్తు సమాచారం సేకరించి బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించాలని ఎస్ ఈ బి అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. చాలా కాలంగా స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసుల గురించి విచారించి పెండింగ్ గల కారణములు తెలుసుకొని వీలైనంతవరకు పెండింగ్ సంఖ్యను తగ్గించాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి అక్రమ మద్యం తరలించకుండా ఇప్పటికే ఉన్న చెక్ పోస్టుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. నాటు సారా అక్రమ విక్రయాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ అవసరమైతే పిడి యాక్ట్ అమలు చేసే విధముగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు,

## భవిష్యత్తుపై భరోసా... ప్రజల్లో నమ్మకం కల్పించడమే లక్ష్యం : ఎమ్మెల్యే మేడా



**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పైన నమ్మకం కల్పించేందుకే ప్రతి గడపకు వెళ్లి ప్రచారం చేస్తామని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. సిఎం ఆదేశాల మేరకు నిరంతరం ప్రజల్లోకి వెళ్లి 'మా నమ్మకం నువ్వే జగన్' అన్న నినాదాన్ని ప్రజలోకి తీసుకెళ్లి వారి బాగోగులు తెలుసుకొని క్షేత్రస్థాయిలో పార్టీకి జైకొట్టేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని మేడా పిలుపునిచ్చారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 14 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తామన్నారు. వాలంటీర్లు ఏ స్థాయిలో ప్రజలతో మమేకమై చేస్తారో అదేవిధంగా గృహ సారథుల వ్యవస్థ కూడ పనిచేయాలని సూచించారు. గృహ సారథులకు తోడు సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, పదవుల్లో ఉన్నవారు, ప్రతిఒక్కరు జనం ముందుకు వెళ్లాలన్నారు. ఎప్పటికప్పుడు మండల ఇన్ఛార్జిలకు కూడ పూర్తిస్థాయిలో భాగస్వాములై పార్టీ అధినేత ఆదేశాలను తు.చ తప్పకుండా పనిచేయాలన్నారు. వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పదాదిదళంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు పార్టీ జవాబుదారితనంగా ఉంటుందన్న సంకేతాలను తీసుకెళ్లడంతో పాటు నమ్మకం కలిగించినప్పుడే వచ్చే ఎన్నికల్లో విజయం సాధ్యమవుతుందన్నారు. పార్టీ, ప్రభుత్వం ఒకటేగా ఉంటుందని చూపించి గత పాలకుల వ్యవహారశైలికి భిన్నంగా పని చేసినప్పుడే ప్రజలు విశ్వసిస్తారన్న విషయాన్ని పార్టీ శ్రేణులు గుర్తించుకోవాలని సూచించారు. అంతిమ నిర్ణయం ప్రజలే చూసుకుంటారని పేర్కొన్నారు. ప్రజలపై నమ్మకం ఉంచి పనిచేయడమే తమ ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు.

## వైకాపా నాయకుడు దారుణ హత్య

**- సంఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే, డీఎస్పీ, సీఐ, ఎస్సై**



హంతకులకు ఎంతటివారైనా శిక్ష తప్పదు..

**కమలాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

కమలాపురం పట్టణం గిడ్డంగివీధికి చెందిన కరంగుడి శంకర్రెడ్డి(47) దారుణ హత్యకు గురయ్యాడు. సీఐ సత్యబాబు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణానికి చెందిన శంకర్రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తన పొలం వద్ద పంటకు నీరు పారగట్టే సమయంలో ముద్దాయిగా అనుమానిస్తున్న రామసుబ్బారెడ్డి, అతని అనుచరులు వచ్చి రాళ్లతో కొట్టి హత్య చేసినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు. మృతుని పెద్దకుమారుడు ఇటీవల రామసుబ్బారెడ్డి సోదరుని కుమార్తెను ప్రేమించి పెళ్లి చేసుకున్న నేపథ్యంలో ఈ వ్యవహారం నచ్చక వారే ఈ పని చేశారని మృతుని రెండో కుమారుడు నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. హత్య జరిగిన విషయం తెలుసుకున్న ఎస్సై చిన్న పెద్దయ్య తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి హత్య జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారు తెలిపిన సమాచారం మేరకు రామసుబ్బారెడ్డి అతని అనుచరులు హత్య చేసినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామన్నారు. శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ కు తరలించారు. కాగా మృతుడు నగర పంచాయతీ 20వ వార్డు ఇన్ఛార్జి. శ్రీకంచి వరదరాజస్వామి ఆలయ ఛైర్మన్గా సేవలు అందిస్తున్నారు. మృతునికి ఇద్దరు భార్యలు లక్ష్మీదేవి, గౌరీ, ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. కాగా శంకర్రెడ్డి హత్య జరిగిన ప్రాంతంలో కుటుంబ రోదనలు మిన్నంటాయి.

ఎమ్మెల్యే రవీంద్రనాథ్రెడ్డి మాట్లాడుతూ కమలాపురం 20వ వార్డు ఇన్ఛార్జి శంకర్రెడ్డిని హత్య చేసిన హంతకులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. సంఘటనా స్థలానికి చేరుకొని ఆయన మృతదేహాన్ని పరిశీలించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కమలాపురం పట్టణంలో విష సంస్కృతికి తెరలేపారన్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదన్నారు. వైఎస్ఆర్సీపీ నాయకుడు శంకర్రెడ్డి హత్య చాలా బాధాకరమన్నారు. ఇప్పటికే ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. ఆయన వెంట వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**కడప, ఏప్రిల్ 08 ప్రభాతవార్త :**

యేసుక్రీస్తు సిలువ పై ప్రాణాలను పెట్టిన రోజే గుడ్ ఫ్రైడే దీనిని శుభ శుక్రవారం గా భావిస్తారని, ఉపవాసం వుంది దేవుని ఆరాధించే వారికి పానకం పంపిణి చేయడం పుణ్యకార్యం అని డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మేయర్ సురేష్ బాబులు సంయుక్తంగా తెలియజేశారు. శుక్రవారం రక్షణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లెకొండు సంపత్ ఆధ్వర్యంలో స్థానిక మాసపేటలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఏర్పాటు చేసిన పానకం పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి యస్. బి. అంజాద్ బాషా, కడప నగర మేయర్ కె. సురేష్ బాబు, సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సూనీల్, వైకాపా సీనియర్ నాయకులు అఫ్జాల్ ఖాన్లు ముఖ్య అతిదు లుగా హాజరై పానకం పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ యేసుక్రీస్తు మహత్యగానికి గుర్తు "గుడ్ ఫ్రైడే" మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయులపట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవదులులేని త్యాగం యేసుక్రీస్తు జీవితం సర్వ మానవాళికి ఇచ్చిన సందేశమమని, క్రీస్తు అనగానే క్షమా కరుణ, గుణాలు గుర్తుకు వస్తాయి లోకం లోని పాపులను పరిశుద్ధులను చేసేందుకు వారికి క్షమా అందించేందుకు యేసుక్రీస్తు సిలువ పై ప్రాణాలను పెట్టిన రోజే గుడ్ ఫ్రైడే దీనిని శుభ శుక్రవారం గా భావిస్తారు. ఉపవాసం వుంది దేవుని ఆరాధించే వారికి పానకం పంపిణి చేయడం పుణ్యకార్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి యస్. బి. అంజాద్ బాషా, కడప నగర మేయర్ కె. సురేష్ బాబు, సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సూనీల్, వైకాపా సీనియర్ నాయకులు ఆఫ్జాల్ ఖాన్ తోపాటు మార్కెట్ యార్డు డైరెక్టర్ బంగారు నాగయ్య, కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు నరపురెడ్డి సుబ్బారెడ్డి,ఎన్ఆర్ఐ తోట కృష్ణ, త్యాగరాజు, వినోద్, చైతల్య తదితరులు పాల్గొన్నారు.

## భూముల పంపిణీ పరిహారంలో అనర్హులకు అందలం, అర్హులకు మొండిచెయ్యి

**క్షుణ్ణంగా పరిశీలించి భూ పరిహారం పంపిణీ చేయాలంటున్న రైతులు**



**ఓబులవారిపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

ఓబులవారిపల్లె మండలంలో ఉన్న ఏపీఎండీసీ సంస్థకు సంబంధించిన వేస్ట్ మట్టిని డంప్ చేసుకునేందుకు సంస్థ మంగంపేట, కొర్లకుంట, పంచాయతీల్లో ఉన్న భూములకు పరిహారం ఇచ్చి ఆ భూములను స్వాధీనం చేసుకుంటోంది. అయితే కొంత మంది వంశపారంపర్యంగా వచ్చిన భూములు అలాగే పాత రికార్డుల్లో ఉన్న భూములకు సంబంధించిన యజమానులు పరిహారం ఇవ్వకుండా ఇటీవల భూ రికార్డులు తయారు చేయించుకొని భూములు అనుభవిస్తున్న వారికి రెవెన్యూ చట్టం ప్రకారం అడ్డదారుల్లో పరిహారం పంపిణీ చేస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. కొంత మంది అధికారులు గతంలో ఉన్న వారు రికార్డులు పరిశీలించకుండా కొందరికే ఆన్లైన్ చేసుకున్న వారికి భూ హక్కు పత్రాల నివేదికలు అధికారులకు పంపి అర్హులకు మొండి చెయ్యి చూపిస్తూ అనర్హులకు ఆదాయ వనరులను చూపిస్తున్నట్లు విమర్శలు లేకపోలేదు. అదే విధంగా కొర్లకుంట రెవెన్యూ పొలం సర్వే నెంబర్లలో 712, 714, 7/2, 706, 709 తదితర సర్వే నెంబర్లలో భూ హక్కుదారులకు పరిమారం మంజూరు చేయకుండా న్యాయపరమైన చర్యల కోసం కోర్టును ఆశ్రయించినా కోర్టు ఆర్డర్ను బేఖాతరు చేసి భూ పరిహారం కోసం అవార్డులు పాస్ చేశారని సంబంధిత రైతులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా తాతల ముత్తాల కాలం నుంచి చుక్కల భూములు వారి అనుభవంలో ఉన్న భూములు సైతం కొందరు ఇటీవల కాలంలో చేసుకున్న భూ రికార్డుల ప్రకారం పరిహారం అందించడం ఎంత వరకు సమంజసమని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు పాత రికార్డులు పరిశీలించి అర్హులైన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత రైతులు కోరుతున్నారు.

## నాగుల చెరువు ఆక్రమణలపై కలెక్టర్కు వివరిస్తాం

**సుందరీకరణకు కృషి చేస్తాం - ఇరిగేషన్, రెవిన్యూ అధికారులతో చర్చిస్తాం**

**- ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి**



చెరువు ఆక్రమణలపై నీటి సంఘం నాయకులు శివయ్యతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి.

**బద్వేలు, ఏప్రిల్ 07 ప్రభాతవార్త :**

పట్టణంలోని నాగుల చెరువు ఆక్రమణలపై ప్రత్యేక దృష్టిపెట్టి ఈ అంశాన్ని సీరియస్గా తీసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి సుందరీకరణకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాగుల చెరువు ఆక్రమణలపై ఇప్పటికే నీటి సంఘం మాజీ అధ్యక్షులు సింగసాని శివయ్య అధికారుల దృష్టికి తీసుకెళ్ళారని, అయినప్పటికీ స్పందన రాలేదన్నారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా కృషి చేస్తే ఆక్రమణలను తొలగించేందుకు సమయం పట్టదన్నారు. కానీ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి అక్కడి నుండి రెవిన్యూ అధికారులకు తెలియజేస్తామన్నారు. నాగుల చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుడుతూ హద్దులను గుర్తించి, తరువాత వాటి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రూ.130 కోట్ల నిధులలో నాగుల చెరువు అభివృద్ధికి నిధులు కూడా కేటాయించడం జరిగిందన్నారు. కానీ ఇక్కడ సమస్య ఆక్రమణలను పూర్తిస్థాయిలో తొలగించేందుకు అధికారులు ముందుకు రావాలని, వారితో చర్చించాక సమాచారం అందిస్తామన్నారు. ఇప్పటికే ఆర్డీవో దృష్టికి కూడా తీసుకెళ్ళడం జరిగిందని, వారు ఏ నిర్ణయం తీసుకున్నారో తెలియదని, మరో మారు వారితో కూడా చర్చిస్తామన్నారు. పట్టణ నడిబొడ్డున ఇంత సుందరీకరణమైన చెరువు ఉండడం గొప్ప విషయం అని, దీనిని అభివృద్ధి చేయాలంటే కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటన్నిటిని తొలగించి రాబోయే రోజులలో నాగుల చెరువును మినీ ట్యాంక్బండ్లాగా ఏర్పాటు చేయాలన్నదే మా ఆకాంక్ష అన్నారు. దీని కోసం ప్రత్యేక దృష్టి పెడుతామని తెలిపారు. అంతే కాకుండా నీటి సంఘం నాయకులు శివయ్య కోర్టుకు కూడా వెళ్ళడం జరిగిందని, సిఎం ఆఫీసులో కూడా ఈ అంశాన్ని చర్చించడం జరిగిందని, అక్కడి నుండి కూడా ఉత్తర్వులు వచ్చాయని, ఆక్రమణలపై త్వరలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ రాజగోపాల్ రెడ్డి, రమణా రెడ్డి, యద్దారెడ్డి, వైస్ ఛైర్మెన్లు సాయికృష్ణ, గోపాలస్వామి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ సుబ్బారెడ్డి, సింగసాని శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హుసేనయ్య ఉరుసు ఉత్సవాలు

దువ్వూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చింతకుంట గ్రామ పంచాయతీలోని మీర్‌జగాన్‌పల్లె సమీపంలో ఉన్న శ్రీ నెమళ్లదిన్నె హుసేనయ్య ఉరుసు ఉత్సవాలు శుక్రవారం వైభ వంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఉత్సవాలలో గంధం, పూజా కార్యక్రమాలు చేసి నిర్వహించారు. దర్గాను విద్యుత్తు దీపాలతో అలంక రించారు. ఉత్సవాల సందర్భంగా ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఇందులో కమలాపురం మండలం జంగంపల్లెకు చెందిన పుత్తా నాగసుబ్బారెడ్డి ఎద్దులు ప్రథమ స్థానం లాగి రూ.40వేలు పొందాయి. ప్రొద్దు టూరు మండలం ఖాదరబాద్‌కు చెందిన నాగసుబ్బారెడ్డి ఎద్దులు 2వ స్థానం లాగి రూ.30 వేలు, మైదుకూరు మండలం పోతిరెడ్డిపల్లెకు చెందిన వరలక్ష్మి ఎద్దులు 3వ స్థానం లాగి రూ.20 వేలు, వల్లూరు మండలం పెద్దపుత్తకు చెందిన పుత్తా వెంకట సుబ్బారెడ్డి ఎద్దులు రూ.10వేలు గెలుచుకున్నాయి. హుసేనయ్య దర్గా సమీపాన ఉన్న రామయ్య స్వామి ఉరుసు ఉత్సవాలు 2 రోజుల పాటు ఆయన శిష్య బృందం నిర్వహించారు. ఇక్కడా ఎద్దుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

## స్కౌట్‌తో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



స్కౌట్స్ శిక్షణ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుందని స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ పి.శ్రీనివాస రావు అన్నారు. కడప నగరం శంకరాపు రం లోని స్కౌట్ ప్రాంతీయ కార్యా లయం లో జరుగుతున్న స్కౌట్ విద్యార్థుల రాజ్యపురస్కార్ టెస్టింగ్ క్యాంప్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ప్రప చ స్థాయి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపయోగపడుతుం దన్నారు. కార్యక్రమంలో ఎల్‌ఓసీ (లీడర్ ఆఫ్ ది కోర్స్) శివ నాగిరెడ్డి, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిష నర్ లక్ష్మీకర, అసిస్టెంట్ సెక్రటరీ శివప్రసాద్, ట్రెజరర్ రమ ణయ్య, శివప్రసాద్, స్కౌట్ మాస్టర్లు బాల సుందరం పాల్గొన్నారు.

## గుడిపాడులో గడప గడపకు

దువ్వూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్ ప్రవేశపెట్టి పథకాల గురించి వివరించారు. సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. అర్హత గల వారికి పథకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరంగిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయ చంద్రా రెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ మహబూబ్‌బాషా, మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగనన్న నినాదం ప్రతి గడపకు చేరాలి

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

బి.కొత్తకోట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మా నమ్మకం నువ్వే జగనన్న నినాదాన్ని ప్రతి ఒక్కరూ గడప గడపకు చేరేలా కృషి చేయాలన్నారు. తొలుత వెంకటేశ్వర స్వామి గుడి వద్ద జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. శుక్రవారం బీసీ కాలనీలోని బెంగళూరు రోడ్డులోని షాదీమహల్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, షెడ్ గృహసారథులు సచివాలయ చైర్మన్లు, వాలంటీర్లు, వైకాపా నాయకులు జగనన్న చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు క్షుణ్ణంగా ప్రజలకు చేరవేయాలన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మండలాల్లో కార్యక్రమాన్ని నేటి నుంచి ప్రతి గడపకు చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిరుమల అమర్‌నాథ్, రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్ సురేంద్ర, మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ ప్రదీప్‌రెడ్డి, నగినా బేగం, ఫయాజ్, మహేష్, వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## శంకరాపురం చర్చీలో ఘనంగా గుడ్‌ఫ్రైడే

బి.కొత్తకోట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



బి.కొత్తకోట మండలం శంకరాపురం చర్చీ లో గుడ్‌ఫ్రైడే ఉత్సవం జరుపుకు న్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాస్టర్ శేషాద్రి బాబు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రవచనాలు బోధించారు. సర్వ మానవాళి పాపుల కొరకు సిలువ వేసిన ప్రాణత్యాగాన్ని గురించి సంపూర్ణంగా వివరించారు. విశ్వాసులు ప్రభువు సిలువలో పలికిన చివరి ఏడు మాటలను ధ్యానించారు. కార్యక్రమంలో జోసెఫ్‌రెడ్డి, శేఖర్, బీరంగి శంకర్, ఫిలీప్, శంకర్, శివయ్య, బెంజిమన్, సైమన్, టాక్ షీనా, వెన్నెల సిస్టర్, రెడ్డప్ప, మోసిన్ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

ముద్దనూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



అత్యంత భక్తి శ్రద్దల మధ్య గుడ్ ఫ్రైడే వేడుకలు ముద్దనూరు పట్టణంలో జరిగాయి .ముద్దనూరు ఆర్సీఎం చర్చి ఫాదర్ మ(రె)డ్డి ఆధ్వర్యంలో ఆ చర్చి విశ్వాసులతో కలిసి గుడ్‌ఫ్రైడే వేడుక చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ముదునూరు పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ నుండి, ముద్దనూరు ఆర్‌సిఎం చర్చి వరకు సిలువ మార్గం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. సిలువ మార్గం కార్యక్రమంతో పాటు, సిలువ ముద్దు, కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముద్దనూరు సిస్టర్లు, మంగపట్నం సిస్టర్లు, ఉపదేశి ప్రభాకర్, ముద్దనూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన ఆర్.సి.యం చర్చి విశ్వాసులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు

వీరబల్లి, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త:



మండల కేంద్రంలో వీరబల్లి- రాయచోటి రోడ్డు మార్గంలో వెలసిన సాయబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ ప్రత్యేక పూజలు పెద్దివీడు వైసిపి నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అధితిగా స్థానిక ఎంపిపి గాలివీటి రాజేంద్ర నాథ్‌రెడ్డి పాల్గొన్నారు. చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు హాజరు కావడం జరిగింది. కార్యక్రమంలో పెద్దివీడు సర్పంచ్ నాగిరెడ్డి, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కోడూరు ముస్లింలకు కొల్లం గంగిరెడ్డిచే ఇఫ్తార్ విందు

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని ముస్లింలకు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు ఆదివారం శ్రీనివాస కళ్యాణమండపంలో భారీ ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేస్తున్నామని పుల్లంపేట వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో తన అన్న డీసిసిబి మాజీ ఛైర్మన్ కీ.శే. కొల్లం బ్రహ్మానందరెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసేవారని, అదేకోవలో రైల్వేకోడూరు ముస్లింలకు భారీ ఎత్తున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నామని, 40 రోజులు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు అల్లా దైవం వల్ల మంచి జరగాలని పవిత్ర రంజాన్‌ను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కొల్లం గంగిరెడ్డి తెలిపారు.

## అధికారిక లాంచనాలతో ఉరుసుకు చాదర్ సమర్పించిన

జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం





కమలాపురం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

కమలాపురం దర్గా ఏ గఫారియా, ఖాదరియా ఉరుసు మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతుండగా దర్గా పీఠాధిపతి (ముతవల్లి) సజ్జాద్ ఏ నషీన్ మహ్మద్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి ఆధ్వర్యంలో అశేష భక్త జనసందోహం నడుమ శుక్రవారం సాయంత్రం ఉరుసు ఉత్సవాలలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయరామరాజు, డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డిలు పాల్గొని ప్రభుత్వ లాంఛనాలతో పూలచాదర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట రాష్ట్ర హార్టికల్చర్ సలహాదారు ప్రసాద్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సాదిక్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఊరేగింపులో ప్రత్యేక డప్పు కళాకారుల వాయిద్యాల నడుమ యువత వివిధ రకాల నృత్యాలు చేశారు. తమిళనాడు నుంచి ప్రత్యేకంగా తెచ్చిన బాణాసంచా పెద్ద ఎత్తున పేల్చు తూ ఊరేగింపు నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి కాక తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనుల సమక్షంలో హజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రి, దస్తగిరిషా ఖాద్రి, మౌలానా మౌల్వీ, మొహిద్దీన్‌షా ఖాద్రి, హాజీ హజరత్ జహిరుద్దీన్ షా ఖాద్రిల మజార్లపై పూల చాదర్లు సమర్పించి ఫాతెహా చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

## మీటర్ సినిమా రిలీజ్‌కు అభినందన

పీలేరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్తః



మీటర్ సినిమా రిలీజ్‌కు కలికిరి మండల కేంద్రంలోని ధరణిహోటల్ యజమాని పులి సత్యనారాయణరెడ్డి కేకు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా పులి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వాసి యువ హీరో అబ్బవరం కిరణ్, సినిమా తీయడం అందుకోసం కేకు కట్‌చేయడం చాలా సంతోషం జిల్లాలో ఇలాంటి కార క్రమాలు మరెన్ని చేపట్టాలని అత్యున్నత స్థానా నికి ఎదగాలని హీరో కిరణ్‌కు ఆకాక్షించారు. అభిమానులు పెద్ద సంఖ్యలో చేరి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాధి రాం ప్రసాద్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభం

కేవి.పల్లె, ఏప్రిల్ 7 ప్రభాతవార్తః



మండలంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నాయకులు ప్రారంభించారు. మండలంలోని 9 పంచాయతీలలో ప్రజా ప్రతినిధులు నాయకులు వలంటీర్లు గహసారథులు ఇంటికి వెళ్లి జగనన్న పాలన గురించి అడిగి తెలుసుకునా న్నరు, వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు పరిష్కారానికి ప్రజా మద్దతు పుస్తకంలో నమోదు చేయ డం జరిగింది. గర్నిమిట్ట పంచాయతీ పరిధిలో అంబేద్కర్ కాలనీలో నాయకులతో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొని జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమం ప్రారం భించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, జడ్పీ టీసీ గజ్జలశ్రుతి, ఎంపీపీ ఈశ్వరమ్మ, సర్పంచి రమణమ్మ, సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి, వలంటీర్లు గహసారథులు

## మూతపడిన పరిశ్రమలు ప్రారంభించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

పీలేరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్తః

జిల్లా పరిధిలో మూతపడిన పరి శ్రమలు తెరపించి నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి కార్మిక కుటుంబాలను ఆదు కోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండు చేశారు. శుక్రవారం రాయచోటి పట్టణం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ రాయచోటి పట్టణ సమితి సమావేశం జరిగింది. ఈసందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాలో ఉన్న పరిశ్రమలు ప్రస్తుతం అన్నమయ్య జిల్లా పరిధిలో లేని కారణంగా ఈజిల్లాలో కార్మిక కుటుంబాల నిరుద్యోగ యువత ఇతర జిల్లాలకు రాష్ట్రాలకు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని కన్నతల్లి లాంటి గ్రామాలను సైతం వదిలి పోతున్నారని జిల్లాలో నూతన పరిశ్రమలు తేవాలని, కోరారు. పార్ల మెంటు సభ్యులు మిథున్‌రెడ్డి అరు నియోజకవర్గాల శాసన సభ్యులు సీఎంపై ఒత్తిడి తెచ్చి జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటుకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేష్, కేశవరావు, కష్ణయ్య, శేషయ్య, మనోహర్ పాల్గొన్నారు.

## మన లక్ష్యం అందరి ఆరోగ్యం

కేవి.పల్లె, ఏప్రిల్ 7 ప్రభాతవార్తః



సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు సమిష్టిగా కషిచేయాలని గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ రేష్మా పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె ఆరోగ్య సిబ్బందితో కలిసి గర్నిమిట్ట గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన అందరికి ఆరోగ్యం అనే నినాదంతో దినోత్సవాన్ని జరుపుకున్నారు. జీవన శైలిలో తగిన మార్పులు చేసుకోవడం ద్వారా చాలా రకాల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. కార్య క్రమంలో సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మీ, కష్ణయ్య, పురుషోత్తం, సీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

కేవిపల్లె, ఏప్రిల్ 7 ప్రభాతవార్తః

గ్యారంపల్లెలో 5,6,7,8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్యారంపల్లె గురుకుల పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి 5,6,7,8 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఆసక్తి కలిగిన అబ్యర్థులు (చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య) జిల్లాల నుంచి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## అనుమానాస్పద కేసును ఛేదించిన పోలీసులు

వాల్మీకిపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్తః



పట్టణ శివారు ప్రాంతంలోని ఏఐవై కాలనీకి చెందిన నరసింహులు కుమార్తె పార్వతి ప్రయివేటు నర్సుగా పని చేస్తూ ఈనెల 2వ తేదీన అనుమానా స్పద స్థితి లో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెం దిం ది. విషయం తెలుసుకున్న ఎస్సై బిం దు మాధవి సంఘటన స్థలానికి వెళ్లి మృత దేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పార్వతి మృతికి మస్తాన్ కారకుడిగా పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం సాయంత్రం పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న నిందితుడు మస్తాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండుకు తరలించారు. వరుసకు అన్న మస్తాన్ కొంత కాలంగా పార్వతీతో సన్నిహితంగా ఉంటూ సహజీవనం చేస్తున్నాడు. ఈనేపథ్యంలో అనుమానంతో పార్వతిని చంపి చెట్టుకు ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని పోలీసు దర్యాప్తులో తేల్చారు. నిందితుడిని రిమాండుకు తరలించినట్లు సీఐ నాగేంద్ర తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై బిందు మాధవి, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## జగనన్నే నవ్యాంధ్ర భవిష్యత్తు : ఎమ్మెల్యే

వాల్మీకిపురం, ఏప్రిల్7 ప్రభాతవార్తః



నవ్యాంధ్ర ప్రదేశ్ భవిష్యత్తు సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం అని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురంలో శుక్రవారం ఆయన జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దాదాపుగా పూర్తిచేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. నవరత్నాల పేరిట రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడ అమలు చేయడం లేదని పార్టీలు కులమతాలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్ నట్లు తెలిపారు. గత చంద్రబాబు నాయుడు పాలనలో పచ్చ చొక్కాలకే పథకాలు మంజూరుచేసే వారని, జన్మభూమి కమిటీ సభ్యుల చేతులు తడిపిన వారికే మంజూరైయ్యాయని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోవడం గమనార్హం అన్నారు. తెదేపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తూ జగనన్నే మాభవిష్యత్తు కార్యక్రమాన్ని విసతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్ యక్రమంలో పీలేరు నియోజకవర్గ వైసీపీ పరిశీలకదు సహదేవరెడ్డి, మాజీ జడ్పీటీసీ చింతల శివానందరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నీళ్ల భాస్కర్, ఉప సర్పంచి కేశవరెడ్డి, మైనారిటీ నాయకులు అబ్దుల్ కలీమ్, కురబ, వాల్మీకి కార్పోరేషన్ల డైరెక్టర్లు, నరసింహులు, ఎన్, నరసింహులు, నాయకులు వెంకటరమణ, రవి, రాజేష్, సైఫుల్లా, చికెన్ మస్తాన్, కిరణ్‌కుమార్, డాక్టర్ వెంకటరమణ, ఆనంద్, మదనమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## అనుమానాస్పద కేసును ఛేదించిన పోలీసులు

వాల్మీకిపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్తః



పట్టణ శివారు ప్రాంతంలోని ఏఐవై కాలనీకి చెందిన నరసింహులు కుమార్తె పార్వతి ప్రయివేటు నర్సుగా పని చేస్తూ ఈనెల 2వ తేదీన అనుమానా స్పద స్థితిలో చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎస్సై బిందు మాధవి సంఘటన స్థలానికి వెళ్లి మృత దేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పార్వతి మృతికి మస్తాన్ కారకుడిగా పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి శుక్రవారం సాయంత్రం పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న నిందితుడు మస్తాన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండుకు తరలించారు. వరుసకు అన్న మస్తాన్ కొంత కాలంగా పార్వతీతో సన్నిహితంగా ఉంటూ సహజీవనం చేస్తున్నాడు. ఈనేపథ్యంలో అనుమానంతో పార్వతిని చంపి చెట్టుకు ఉరివేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని పోలీసు దర్యాప్తులో తేల్చారు. నిందితుడు మస్తాన్‌పై 302,201 కేసులను నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ నాగేంద్ర తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై బిందు మాధవి, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఎంపి మిథున్‌రెడ్డిని కలిసిన వైసిపి యువనాయకులు

మదనపల్లె, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



రాజంపేట ఎంపి, లోకసభ ప్యానల్ స్పీకర్, లోకసభ వైసిపి పక్షనేత, ఉభయ గోదావరిజిల్లాల వైఎస్ఆర్‌పి రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిను శుక్రవారం విజయవాడలో మదనపల్లెకు చెందిన వైసిపి యువనాయకులు వలస పల్లె నాగరాజరెడ్డి, తట్టినాగరాజరెడ్డి, మర్యాద పూర్వకంగా కలిశారు. పలు విషయాలపై వీరిద్దరితో ఎంపి సుదీర్ఘంగా చర్చించారు. వైఎస్ఆర్ సిపి బలోపేతానికి కృషి చేసిన ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చేలా కృషి చేస్తానని ఎంపి హామీ ఇచ్చారు. ముఖ్యంగా కార్యకర్తల అభివృద్ధి, సంక్షేమా నికి ప్రాధాన్యత ఇస్తానని ఎంపి తెలియజేశారు. ఇక రానున్న రోజులన్నీ వైసిపి పటిష్టత కోసం కృషి చేస్తూ, తిరిగి ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకొందామని యువ నాయకులతో మిథున్‌రెడ్డి స్పష్టం చేశారు. వీరి వెంట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## గిరిజనులపై జరుగుతున్న దాదులు అరికట్టాలని

రౌండ్‌టేబుల్ సమావేశం

మదనపల్లె, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



దళిత గిరిజన మైనార్టీలపై జరుగుతున్న దాదులను అరికట్టడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు ఉద్ఘాటించారు. అన్నమయ్యజిల్లా మదనపల్లెలోని సిపిఐ కార్యాలయంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు క్రిష్ణప్ప, సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్. నరసింహులు, బహుజన సమాజ్‌పార్టీ బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మురళీ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు దళితులపై ఎక్కడ చూసిన హింసాత్మకమైన సంఘటనలు దాడులు అధికమయ్యా యన్నారు. కార్యక్రమంలో దళిత హకుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు హరి కుమార్, మునికాటయ్య, అధ్యక్షులు జి.చంద్రశేఖర్, సిద్దయ్య, తిరుమల, ఇంది రాని, రమణ, జాతీయ అంబేద్కర్ సంఘం నాయకులు చంద్రశేఖర్, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌సిఎం చర్చిలో గుడ్‌ఫ్రైడే కార్యక్రమం

పోరుమామిళ్ళ రూరల్, ఏప్రిల్ 7ప్రభాతవార్త:



పోరుమామిళ్ళలో ఆర్‌సిఎం చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా గురువులు జాల విజయ భాస్కర్, అనిల్ ఫాధర్‌లు యేసుప్రభువును సిలువ తీర్పు ఎలాగ చేశారో అది కళ్లకు కట్టినట్లు నాటకీయంగా గుడ్ ఫ్రైడే సందర్భంగా చేయించారు. రెండు రోడ్ల కూడలిలో ఆర్సీ ఎం స్కూల్ దగ్గర నుండి గిరి నగర్‌లో ఉన ్నటువంటి కల్వరి గిరి వరకు ఈ సిలువ మార్గంనకు డైరెక్షన్ చేస్తున్న నారిపోగు సింహారాయులుచే ఇప్పుడు కూడా చేశారు. మనుపెన్నడూ చేయని విధంగా ఈసారి చాలా గొప్పగా సహజ సిద్ద నటకతో కతోలిక విశ్వాసులు, ప్రజలు ఫాదర్లు సైతం మెచ్చుకునే యేసు సిలువ మార్గంను చేశారు. కార్యక్రమంలో భాగంగా గిరి నగర్ ప్రజలు, విశ్వాసులు, భక్తిశ్రద్ధలతో యేసుని సిలువ మార్గంలో పాల్గొన్నారు.

## జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో వైసిపి నాయకులు

వీరబల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



మా నమ్మకం జగనన్నే అనే కార్యక్రమంను మండలంలో మట్లి పంచాయితీలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైసిపి నాయకులు, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు, మోడెం నాగభూషణం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇ ంటింటికి వెళ్లి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహ సారధులు కలిసి నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం ఎలా ఉంది, గత ప్రభుత్వాలకన్నా, ప్రస్తుత జగనన్న ప్రభుత్వం మేలు కాద అన్న విషయంపై సర్వే నిర్వహించారు. ఈ సర్వేతో జగనన్న భవిష్యత్ తెలుస్తున్నది. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికా ర్జునరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు రామాంజులురెడ్డి, వైసిపి నాయకులు రాజారెడ్డి, మండల కన్వీనర్ నరేష్, నాయకులు కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుష్పపల్లకిపై కోదండరాముడు

రామసముద్రం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కరణాల వీధిలో వెలసియున్న శ్రీకోదండ స్వామి ఆలయంలో 9రోజులు పాటు పూజలు, అభిషేకాలు, కైంకర్యాలు, భజనలు, అన్న దానాలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి సీతా రాముల కళ్యాణోత్సవం నిర్వహించి స్వామివారిని పుష్పపల్లకిలో ఊరేగిం చారు. ఈ కళ్యాణోత్సవం లక్ష్మి నారాయణ కుటుంబం ఆధ్వర్యంలో జరిగింది. ఈ పుష్ప పల్లకికి విద్యుత్ దీపాలంకరణలు అలంకరించి చెక్క భజనలతో బాణసంచా పేల్చుతూ వేడుకగా నిర్వహించారు.

## మా నమ్మకం నువ్వే జనన్న

రామసముద్రం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



రామసముద్రం పంచాయతీ దిగువ హరిజన వాడ కాలనీలో ఎంపిపి కుసుమ కుమారి ముఖ్య అతిదిగా పాల్గొని ఇంటింటికి జగనన్న మా నమ్మకం నువ్వే అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటిలో నవరత్నాలు అందుతున్నాయా లేదా ఏమైనా సమస్యలు ఉన్నా సచివాలయ వాలంటీర్‌చే సచివాలయ కన్వీనర్‌కు తెలపాలని తెలిపారు. అర్హత ఉండి పథకాలు అందకపతే దరఖాస్తులు చేసుకుంటే వెంటనే అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్; చొక్కాండ్లపల్లె, కుదురు చీమనపల్లె, మినికి గ్రామాలలో వైస్ ఎంపిపి రమణారెడ్డి, కేశవరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ భాస్కర్, కొమ్ము నారాయణస్వామి, చెంబకూరు సర్పంచ్ జీకే చంద్ర, షాంషీర్, చంద్రశేఖర్, ఆజాద్, రెడ్డప్ప, చంద్ర క్రిష్ణప్ప, శివ, మెకానిక్ వెంకటేష్, గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడిన ఆసుపత్రిలో చికిత్సల పొందుతున్నారు. పోలీసుల కథనం మేరకు కురబలకోట మండలం ముదివేడు పంచాయతీ పందివానిపలెంట గ్రామానికి చెందిన చౌడప్ప బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తాడు. ద్విచక్రవాహణంలో శుక్రవారం స్వగ్రామానికి వస్తుండగా మదనపల్లె రూరల్ చీకలబైలు సమీపంలో ద్విచక్రవాహనం అదుప ుతప్పి పడ్డాడు. గాయపడిన అయనను స్థానికులు మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు. రూరల్ పోలీసులు విచారణ చేస్తున్నారు. చౌడేపల్లి మండలం చారాలకు చెందిన చిన్న రెడ్డెప్ప(32) శుక్రవారం సొంత పనిపై పుంగనూరుకు ద్విచక్రవాహనంలో వెలుతుండగా తట్టిపెంట గ్రామం వద్ద ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అయనను కుటుంబసభ్యులు 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారాన్ని చౌడేపల్లి పోలీసులకు తెలియజేశారు.

## బాధితురాలికి ఆర్థికసాయం అందజేత

కలికిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :

నెల్లూరుజిల్లా పదలపూరు మండలం శాంతిగుట్ట గ్రామానికి చెందిన మహిళ అనూష వైసిపి నాయకులు దాడికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ దాడికి గురైన బాధితురాలైన అనూషకు బరోసా ఇచ్చి ఆర్థిక సాయం అందజేయాలని రాష్ట్ర వడ్డెరసంఘం కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ దేవుళ్ళ మురళికి ఆదేశించారు. కార్యక్రమంలో వడ్డెరసంఘం ప్రధాన కార్యదర్శి రామస్వామి, శ్రీనివాసులు, రాయలసీమ వడ్డెర సంఘం అధ్యక్షులు దెవుళ్ళ శ్రీనివాసులు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు గోఫి, ప్రధానకార్యదర్శి నరేష్, నాయకులు వెడ్డెరాజు, వెంకటేశ్వర్లు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

కలికిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ శుక్రవారం జిల్లా డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్ ఆధ్వర్యంలో కలికిరిలో జరిగింది. ఈసందర్భంగా మేడుకుర్తి ఆసుపత్రి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, కలికిరి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్ వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అసంకృత వ్యాధి లక్షణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడికేటర్ మహమ్మద్‌రఫి, సూపర్‌వైజర్ హేమలత, ఎంఎల్‌హెచ్‌పి సాహీదా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆరోగ్య దినోత్సవ ర్యాలీకి వైద్యాధికారులు డుమ్మా**

కలికిరిలో జిల్లా డిపిఎంఒ డాక్టర్ లోకవర్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీకిమేడికుర్తి ఆరగ్య ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులు గైర్హాజరు అయ్యారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించి ఆరోగ్య దినోత్సవంపై వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని ఉన్నతాధికారుల ఆదేశాలు కానీ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమానికి వైద్యాధికారుల హాజరు కాకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఈతకెళ్లి విద్యార్థి మృతి



కలికిరి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :

కలికిరి జేఎన్‌యు కళాశాలలో ప్రథమ సంవత్సరం సిఎస్‌ఈ విద్యను అభ్య సిస్తున్న విద్యార్థి బాలాజి(18) శుక్రవారం కలికిరి సమీపాన ఓ చెరువులో ఈతకెళ్ళి మృతి చెందినట్లు ఎస్ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. రాజంపేటకు చెందిన బాలాజి కలికిరి జేఎన్‌టియులో ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం తన స్నేహితులతో ఈతకెళ్లి చెరువులో ఇరుక్కొని ఊపిరాడక మృతి చెందాడు. సమాచారం తెలుసుకొన్న ఎస్ఐ సంఘటనా స్థలానికిచేరుకొని విద్యార్థి మృతదేహాన్ని బయటకు తీసి తల్లి దండ్రులకు సమాచారం ఇచ్చారు.

## భయ్యారెడ్డి కాలనీలో జనం కోసం జనసేన

మదనపల్లె, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం, కోళ్ళబైలు పంచాయితీ, బయ్యారెడ్డి కాలనీలో శుక్రవారం జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి జనం కోసం జనసేన పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అమ్మచెరువు మిట్టలోని గంగమ్మ ఆలయంలో జనసేన పార్టీ నాయకులు జంగాల శివరామ్, అడపా సురేంద్ర ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆ తరువాత బయ్యారెడ్డి కాలనీలో పర్యటించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీకి ఓట్లు వేసి పవన్‌కళ్యాణ్ సిఎం చేస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా రాందాస్‌చౌదరి ప్రజలకు వివరించారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 15 నుండి మట్లి మహాభారతం ప్రారంభం

వీరబల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త:



పంచపాండవుల బొమ్మలను చేస్తున్న దృశ్యం

మండలంలో మట్లి కోదండ రామస్వామి ఆలయం దగ్గర ఈనెల 15వ తేదీ నుండి మహాభారతం నిర్వహిస్తున్నట్లు మట్లి గ్రామ ప్రజలు పెద్దలు తెలిపారు. ఎంతో పురాతన దేవాలయమైన కోదండ రామస్వామి దగ్గర మహాభారతం నిర్వహి ంచడ అనవాయితిగా వస్తున్నది. ఈ సంవత్సరం నిర్వహించాలని సంకల్పంతో మట్లి ప్రజలు ముందుకు వచ్చి మహాభారతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాభారతం ఈనెల 27 వరకు నిర్వహిస్తున ్నట్లు చెప్పారు. పగలు హరికథ, రాత్రి వేళల్లో మహాభారతం నాటకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి మండలంలోని భక్తులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరారు.

## తరలివెళ్లిన టీడీపీ కార్యకర్తలు

**లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



నెల్లూరులో జరుగుతున్న తెదేపా జోన్-4 జాతీయ సమీక్ష సమావేశానికి రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి వవెంట శుక్రవారం టీడీపీ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెదేపా రాష్ట్రంలో బలపడిందని రాబోయే ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి వస్తుందని చంద్రబాబు నాయుడు సీఎం అవుతాడని ఆయన అన్నారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు కాలాడి ప్రభాకర్‌రెడ్డి, జయరాం, సర్పంచ్ లక్ష్మీ నారాయణ, అజంతుల్లా, రవిశంకర్‌రెడ్డి, వాసుదేవుడు, హెరిటేజ్ శ్రీరాములు, రామాంజులు, టీడీపీ కార్యకర్తలు వెళ్లారు.

## శ్రీ సీతారాముల కల్యాణం చూతము రారండి

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



శుక్రవారం కడప ఎర్రముక్కపల్లెలోని శ్రీ సీతారాముల వారి దేవాలయం ఎదుట కల్యాణ వేదికపై శ్రీ సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణానికి అవసరమైన పదార్థాలన్నీ అర్చకులు పుణ్యాహవచనం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సీతారాముల ప్రవచనాలను చదివి వినిపంచారు. అనంతరం సీతారాముల తల మీద జిలకర, బెల్లం ఉంచి శాస్త్రోక్తంగా కల్యాణ వేడుక నిర్వహించారు. భక్తులందరూ కల్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రదేశాలలో కూర్చొని శ్రీసీతారాముల కల్యాణాన్ని తిలకించారు. అనంతరం టీడీపీ నాయకుడు గోవర్ధన్ రెడ్డి భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సీతారాముల వారి ఆలయ కమిటీ సభ్యులు వేణురాయల్, రమణ యాదవ్, గణపతి, సుబ్బారెడ్డి, గోవిందయ్య, అర్చకులు సుబ్బారావు, భక్తులు పాల్గొన్నారు.

## గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రేమ విందు

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



గుడ్‌ఫ్రైడే రోజున చర్చికి వచ్చిన సహోదరీ సహోదరులందరూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసిన అనంతరం ప్రేమ విందులో పాల్గొన్నారని వైఎస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు చిట్టిబాబు అన్నారు. శుక్రవారం కడప సీఎస్ఐ సెంట్రల్ చర్చిలో గుడ్‌ఫ్రైడే నిర్వహించారు. చిట్టిబాబు ప్రేమ విందును ఏర్పాటు చేయడం జరిగింది. గుడ్‌ఫ్రైడే సంబంధించి 40 రోజులు దుఃఖ దినాలు గా ఉండి అనంతరం గుడ్‌ఫ్రైడే నాడు సహోదరీ సహోదరులు ఈ ప్రేమ విందులో పాల్గొన్నందుకు ఎంతో సంతోసంగా ఉందన్నారు. 11 సంవత్సరాలుగా ఈ ప్రేమ విందును భక్తులకు ఇచ్చే అవకాశం కల్పించినందుకు ఏసుప్రభువుకు వందనాలు తెలుపుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో సీఎస్ఐ సెంట్రల్ చర్చి పాస్టర్, సెక్రటరీ, ట్రెజరర్ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

శుక్రవారం కడప మరియాపురం కెథడ్రల్ చర్చిలో గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకొని పురవీధుల గుండా క్రైస్తవులు శిలువను మోస్తూ ఏసు గీతాలను ఆలపిస్తూ ర్యాలీ చేశారు. సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారని ఏసుక్రీస్తు త్యాగానికి గుర్తు గుడ్‌ఫ్రైడే అన్నారని కెథడ్రల్ చర్చి పాదర్ బిరుసు రాజా అన్నారు. మహోన్నత త్యాగశీలి ఏసు అన్నారు. మూడో రోజు సమాధి నుంచి లేచాడని పొరుగువారిని ప్రేమించి వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారన్నారు. ఏసుకు సిలువ వేసిన రోజును క్రైస్తవులు సంతాప దినంగా పాటిస్తూ ప్రార్తనలు నిర్వహిస్తారన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ ఏసుప్రభువు శిలువపై పలికిన ఏడు మాటలను క్రీస్తు బోధనలను ఉద్బోధించారు.

## ఘనంగా శ్రీసీతారాముల కల్యాణం

**ఓబులవారిపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



మండలంలోని పాపిరెడ్డిపల్లె గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు వందల సంఖ్యలో పాల్గొని స్వాముల వారికి నైవేద్య ప్రసాదాలు సమర్పించారు. అన్ని విధాలా హిందూ సాంప్రదాయబద్ధంగా స్వాముల వారికి నైవేద్య ప్రసాదాలు అందించి బాణాసంచా పేలుస్తూ ఓబులవారిపల్లె పురవీధుల్లో రథోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు పంపిణీ

### – మండల సచివాలయ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి

**సిద్దవటం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



మా నమ్మకం నువ్వే జగన్ కిట్లను శుక్రవారం గృహ సారథులకు పంపిణీ చేసినట్లు జగనన్న సచివాలయ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల ఇన్‌ఛార్జి మేడా మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు మా నమ్మకం నువ్వే జగన్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. మండలంలోని మూలపల్లె గ్రామంలో జడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డితో కలిసి గృహ సారథులకు కిట్లను పంపిణీ చేశామన్నారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గృహ సారథులు మామిడి సుబ్బరాయుడు, మడగలం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**బి.కొత్తకోట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**




ఆరోగ్యమే మహాభాగ్యమని బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు హసీనా పర్వీన్ తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.హసీనా పర్వీన్ మాట్లాడుతూ ఆమూర నియమాలు మారడం, కల్తీ వస్తువులను తినడం, సమయానికి భోజనం చేయకపోవడం, వ్యాయామం తగ్గడం, మానసిక ఒత్తిడి పెరగడం వలన చాలా మంది రోగస్థులవుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు సరైన భోజనం, వ్యాయామం మానసిక ఒత్తిడిని నివారించుకోవాలన్నారు. తరచూ శుభ్రంగా స్నానం చేయాలని తద్వారా అనారోగ్య ప్రమాదాన్ని నివారించుకోవచ్చన్నారు. పరిశుభ్రమైన నీటిని, ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. పోషక విలువలు ఉన్న తాజా ఆహార పదార్థాలను వినియోగించాలన్నారు. కాల పరిమితి దాటిన ఆహార పదార్థాల్లో సూక్ష్మక్రిములు పెరగవచ్చని కరోనా వేల తప్పకుండా పరిశుభ్రత పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు సత్య, వైద్య సిబ్బంది, ఫార్మాసిస్టు సునీల్‌కుమార్, రమణ, శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**జమ్మలమడుగు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



ముస్లిం పవిత్ర మాసమైన రంజాన్ మాసంలో చిన్న, పెద్ద, మహిళా అనే తేడా లేకుండా ముస్లింలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో అల్లాహ్‌పై నమ్మకంతో ఉపవాస దీక్షలు పాటిస్తున్నారు. ఈ మేరకు జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదులో రంజాన్ ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం సోదరులు అందరికీ పీఠాధిపతి సయ్యద్ షాదిక్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం నాటికి రంజాన్ మాసంలో 15 రోజులు పూర్తయిన సందర్భంగా చికెన్ దమ్ బిర్యానీ, పండ్లు, నన్నారి షరబత్, సేమియాల స్వీటు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు, పీఠాధిపతి కుటుంబీకులు, ముస్లిం పెద్దలు, చిన్నారులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్లయ్యకొండను సందర్శించిన ఎమ్మెల్యే

**తంబళ్లపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్య కొండను శుక్రవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు, సహస్ర నామార్చన జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరమ్మగుడి, స్వామి వారి పుష్కరిణి సందర్శించి అనంతరం పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లయ్యకొండ అభివృద్ధి మా కుటుంబం చేసుకున్న పూర్వజన్మ సుకృతమన్నారు. ఆయన వెంట మల్లయ్య కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, దేవాలయ శాఖాధికారి కొండకిట్ట, ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏసుప్రభువును శిలువ వేసిన రోజు గుడ్‌ఫ్రైడే

**ములకల చెరువు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



ఏసు ప్రభువును శిలువపై వేలాడదీసిన రోజును గుడ్‌ఫ్రైడేగా క్రైస్తవులు నిర్వహించుకుంటున్నట్లు మండలంలోని పాస్టర్ నాగేంద్రుడు అన్నారు. శుక్ర వారం ములకల చెరువు, దేవలచెరువు, వర్తికోట, చౌడసముద్రం తదితర పంచా యతీ ల్లోని క్రైస్తవులు ఉపవాసాలు ఉండి చర్చిల్లో దేవుడిని ప్రార్థించారు. శిలువ నుంచి లోకరక్షకుడి నుంచి వెలువడిన ఏడు మాటలను ప్రతి ఒక్కరూ పాటించాల న్నారు. దైవ కుమారుడి శాంతి సందేశంతో ప్రతి ఒక్కరూ లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## మహానటికి ఆస్కార్ అవార్డు

### – టీడీపీ నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



విడదల రజిని అక్క స్క్రిప్ట్ రాసిన వారు చాలా చక్కగా రాసి మీకు ఇచ్చారు. దానిని మీరు చాలా అద్భుతంగా చదివి ప్రజలకు వినిపించారు. ముందు వరుసలో మనం సెట్టింగ్ చేసుకున్న ఆ 20 మంది మీరు మాట్లాడుతఉండగా ఉన్నట్లు విజిల్స్ బాగా వేశారు మిగతా వారు చాలా బరువుగా ఇబ్బందిగా కూర్చున్నారు. ఒక్క రోజు ఏమంటున్నారు మీరు వింటున్నారు అనుకుంటున్నా. రేపు మీకు కూడా పరిస్థితి రాకుండా చూసుకోండి అక్క అని టీడీపీ నగర ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మా జగనన్న పాత అంబులెన్స్‌కు కొత్త స్టిక్కర్లు అంటించాని చెప్పలేదు. రజిని అక్క ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు. ఎవరైనా మంచి సినీ డైరెక్టర్‌ను మీ డైలాగులు వింటారు. తరువాత మీకు మంచి ఆఫర్లు రావచ్చు. కోట్లు డబ్బులు సంపాదించవచ్చు అన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జిలు బండి జయశేఖర్, శివ, రాఘవ, శ్రీనివాసులు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## మునిస్వామి నాయుడు దంపతులకు సన్మానం

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



కడప జిల్లా, ఎర్రగుంట్ల మండలం, పోట్లదుర్తి గ్రామానికి చెందిన పుణ్య దంపతులు సి.మునిస్వామినాయుడు, రత్నమ్మ దంపతులకు సహస్ర చంద్ర దర్శన మహోత్సవ అభిషేక వేడుక శుక్రవారం ఘనంగా జరిగింది. రెడ్యం దంపతులు వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేకల వెంకటేష్ యాదవ్, బుర్రి రెడ్డయ్య యాదవ్, జలతోటి జయకుమార్, జనార్ధన్‌రెడ్డి, రమేష్‌బాబు, రాయల్ కరీముల్లా పాల్గొన్నారు.

## గుడ్‌ఫ్రైడే వేడుకల్లో చల్లని పానీయం

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



ప్రకాష్‌నగర్ పరిరక్షణ కమిటీ వారు ఏర్పాటు చేసిన గుడ్‌ఫ్రైడే కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టు, కెమెరామెన్, ప్రకాష్ నగర్ నివాసి కీర్తిశేషులు ఆర్.ప్రవీణ్ కుమార్ జ్ఞాపకార్థం ప్రకాష్‌నగర్‌లో చల్లటి మ్యాంగో జ్యూస్ పంపిణీ కార్య క్రమాన్ని ఎంపీ సురేష్, టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ వైస్ ప్రెసిడెంట్‌లు పాల్గొని ప్రారంభించారు. నిర్వాహకులు ఉదయ్, దివాకర్, జాన్సన్, శివారెడ్డి, రాకేష్, నిఖిల్ పాల్గొన్నారు. ఎంపీ సురేష్ మాట్లాడుతూ వేసవిలో చల్లని పానీయం ప్రజలకు ఇవ్వడం మంచి కార్యక్రమని ఇది పుణ్యకార్యమని అభినందించారు.

## జోడో రాష్ట్ర కోఆర్డినేటర్‌గా జిల్లా వాసి సుశీల్‌కుమార్

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



ఏపీ యువజన కాంగ్రెస్ యూత్ జోడో రాష్ట్ర కోఆర్డినేటర్‌గా జిల్లా వాసి నందిమండలం విజయ్ సుశీల్‌కుమార్ నియామకం జరిగినట్లు యువ జన రాష్ట్ర ఇన్‌ఛార్జిలు ఆర్.రామయ్య, మమతా రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రామారావు ఆయనకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రతి ఒక్కరిని సమన్వయం చేసి యూత్ జోడో యూతు జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తానని విజయ్‌సుశీల్‌కుమార్ అన్నారు.

## సీతారాముల కల్యాణం గ్రామోత్సవం

**కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



కడప నగరంలోని శ్రీహరిరావు వీధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ మూలవిరాట్‌కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, స్వామి వారి కల్యాణం జరిగింది. అనంతరం భక్తులకు అన్నదానం పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళీమోహన్‌రావు, రవికుమార్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి ఆలయ ధర్మకర్త ఆకేపాటి చలపతి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు.

## ఉరుసు ఉత్సవాల్లో భూపేష్ సుబ్బరామిరెడ్డి

**జమ్మలమడుగు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



పెద్దముడియం మండలం పెద్ద పసుపుల గ్రామంలో శ్రీ గుమ్మటం స్వామి ఉరుసు సందర్భంగా శుక్రవారం జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గుడ్‌ఫ్రైడే సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామంలో పర్యటించి 15 కుటుంబాలను పార్టీ కండువా కప్పి తెదేపాలోకి ఆహ్వానించారు. లక్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, వెంకట నాగభూషణంరెడ్డి, వెన్నపూస చంద్రశేఖర్‌రెడ్డి, చల్లా శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ప్రసాద్, వెలువల సురేష్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, కుటుంబాలు తెదేపాలో చేరడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శ్రీనివాసులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినంపై ర్యాలీ

**తంబళ్లపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్ర వారం ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా వైద్య సిబ్బందికోసువారిపల్లె పురవీధు ల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సిబ్బంది ప్రపంచ ఆరోగ్య దినం విశిష్టతను వివరించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలని సకా లంలో వైద్య చికిత్సలు పొంది సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. అనంతరం ఇంటింటికి ప్రపంచ ఆరోగ్య దినం విశిష్టతను వివరించారు. ఈ కార్య క్రమంలో ఎంపీహెచ్ఈవో వెంకటరమణ, హేమలత, ఎంఎల్‌హెచ్‌పీ సునీత, ఎంపీ కృష్ణ నాయక్, సర్పంచ్ విజయలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## నందన వనంలా 3వ పట్టణ పోలీసుస్టేషన్

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు 3వ పట్టణ పోలీసు స్టేషన్‌ను శుక్రవారం ఏఎస్పీలు తుషార్ డూడి, ప్రేర్ణకుమార్ ప్రారంభించారు. స్టేషన్‌సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నారాయణ యాదవ్, స్టేషన్ ఎస్సై కృష్ణనాయక్‌లు పోలీసు స్టేషన్ తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఏఎస్పీలు మాట్లాడుతూ 3వ పట్టణ పోలీసు స్టేషన్‌ను సుందరంగా తీర్చిదిద్ది నందన వనంలా తయారు చేయడం జరిగిందన్నారు. పోలీసుస్టేషన్లు బాధితులకు ఆహ్లాదాన్ని, స్నేహ వాతావరణాన్ని పంచేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ములకలచెరువులో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**ములకల చెరువు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



స్థానిక ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆసుపత్రి నుంచి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీహెచ్‌వో షకీలాబేగం మాట్లాడుతూ ప్రజలు అందరూ ఆరోగ్యం కోసం ఎలాంటి జాగ్రత్తలు పాటించాలో అవగాహన కల్పించారు. కరోనా రాకుండా మాస్కులు తప్ప కుండా దరించాలన్నారు. చైనాలో మళ్లీ కరోనా విజృంభిస్తోందని జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. గత రెండేళ్ల కంటే ఇప్పుడు అధిక కేసులు నమోదవుతున్నాయని చైనా మన పక్కనే ఉండడంతో మనం కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశంలో కరోనా వ్యాప్తి పూర్తిగా తగ్గిపోవడంతో మళ్లీ సాధారణ పరిస్థితులు ఉన్నాయి. జనం ఇష్టానుసారం బయట తిరుగుతున్నారు. మాస్కులు ధరించడం మరిచిపోయారన్నారు. శానిటైజర్లను వాడడం లేదు. అయితే వీటిని మళ్లీ బయటకు తీయాల్సిన సమయం వచ్చిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో షకీలాబేగం, ఎంపీహెచ్ఈవో రమణయ్య, ఎంపీహెచ్ఎస్ అమరావతి, ఆశా వర్కర్లు లక్ష్మీదేవి, మునిరత్న, బి.లక్ష్మీ, కళావతి, సల్మా పాల్గొన్నారు.

## అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

**ములకల చెరువు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



ములకల చెరువు మండల కేంద్రంలో శుక్రవారం ఐఎఫ్‌టీయూ అన్నమయ్య జిల్లా నాయకులు పోరెడ్డి రమణారెడ్డి, మావులూరి విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఐఎఫ్ టీయూ అఖిల భారత 7వ మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచీకరణ ప్రైవేటీకరణ కార్మిక హక్కుల కాలరాతకే వ్యతిరేకంగా పోరాడుదాం అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనంకై పోరాడాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. స్ట్రీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 16 నుంచి 18 వరకు తిరుపతిలో భారీ ఎత్తున మహాసభలు నిర్వహిస్తామని సూచించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఆంజనేయులు, నారాయణ, చాను, మహబూబ్‌బాషా, రఫీ, ఇర్ఫాన్, రామకృష్ణ, రాళ్ల పల్లి బాలాజీ పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూఏపీ సమావేశాన్ని విజయవంతం చేయండి

### – పీఆర్‌టీయూఏపీ రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య

**కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

ఏప్రిల్ 9న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పీఆర్‌టీయూఏపీ రాష్ట్ర కార్యనిర్వాహకవర్గ సమావేశాన్ని విజయ వంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్య క్షులు మిట్టా కృష్ణయ్య పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కులు, బాధ్యతలు, సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడే యూనియన్ పీఆర్‌టీయూ అని ప్రస్తుత పరిస్థితుల్లో రోజు రోజుకు ఉపాధ్యాయ సమస్యలు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఏబీ రామకృష్ణమరాజు మాట్లాడుతూ ఈ సమావేశాన్ని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి, రాజకీయ నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లూరి వెంకటరమణ, రవిశంకర్, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శులు వారాల శ్రీనివాసులు, షేక్ ఆదిల్ బాషా, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కురాకు రవీంద్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## ప్రశ్నాపత్రం లీకేజీ సూత్రదారులను అరెస్టు చేయాలి

**కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీలో సూత్రధారి బి.మఠంలోని ప్రముఖ పాఠశాల కరస్పాండెంట్‌పై కేసు నమోదు చేసి విద్యాశాఖాధికారులు స్పందించి ఆ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఓ.నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ ప్రారంభమైన పదో తరగతి పరీక్షల్లో మొదటి రోజు తెలుగు ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం పైన ప్రధాన సూత్రధారి రమణారెడ్డి పర్యవేక్షణలోనే జరిగిందని ఆ పాఠశాలలోనే ప్రశ్నలకు సంబంధించిన జవాబులను జిరాక్స్ తీశారని కంప్యూటర్, జిరాక్స్ మిషన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నా రన్నా రు. ఆయన్ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ, పీడీఎస్‌యూ నగర నాయకులు మోహన్, సునీల్ పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తులో ఎమ్మెల్యే

**మైదుకూరు ఏప్రిల్ 7, ప్రభాతవార్త**



జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మైదుకూరు లోని ఐదవ వార్డులో మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఇంటింటికి తిరిగి ప్రజలను కలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని ఏప్రిల్ ఏడో తేదీ నుండి ప్రారంభించి 20వ తేదీ వరకు అంటే 14 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో మా టీం అయినటువంటి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు వైసీపీ నాయకులు కలిసి ప్రతి ఒక్కరి ఇల్లు తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ వాటిపైన ప్రజలకు ఉండే అభిప్రాయాలను తెలుసుకొని ఒక బుక్లెట్ అందించి పథకాలన్నీ బాగున్నాయి, జగనన్న పాలనలో బాగుంది అనే వారి సెల్ నుండి 8960-82960 అని నెంబర్‌కు డయల్ చేసే కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కులాలు మతాలు చూడకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుపేదలైనటువంటి ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తుంది కాబట్టి మేము ధైర్యంగా తిరుగుతున్నా ము అన్నారు. టిడిపి మాతో కలిసి ప్రజలలేకి వెళ్తే ఎవరి పాలన బాగుందో ప్రజలే నిర్ణయిస్తారు అని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ ఛైర్మన్ మాచునూరు చంద్ర, పట్టణ అధ్యక్షుడు కే.సి లింగన్న, షరీఫ్, రాయుడు, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాజీపేట పరీక్షా కేంద్రంలో జోరుగా మాస్ కాపీయింగ్

**ఖాజీపేట ఏప్రిల్ 7, ప్రభాతవార్త**



మండల పరిధిలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మొత్తం మూడు పరీక్ష కేంద్రాలు ఉన్నాయి ఒకటి ఏపీ మోడల్ హైస్కూల్ రెండు జడ్.పి. హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ మూడు జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ స్కూల్ నందు పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన హిందీ పరీక్ష లో బాయ్ స్కూల్లో 146 మంది విద్యార్థులకు గాను 146 మంది హాజరయ్యారు మోడల్ స్కూల్లో 247 మంది విద్యార్థులకు గాను ఇద్దరు విద్యార్థులు హాజరు కాలేదు గర్ల్స్ స్కూల్లో 140 మంది విద్యార్థులకు గాను 140 మంది హాజరయ్యారు. పరీక్షా కేంద్రానికి వెళ్లే ఇన్విజి లేటర్లు సైతం ప్రైవేట్ పాఠశాల వారికి సహకరిస్తు న్నారన్న ఆరోపణలు వినిపి స్తున్నాయి. ప్రైవేట్ పాఠశాల వారు బయట వ్యక్తులను కొంతమందిని ఏర్పాటు చేసుకుని వారికి కొంత మొత్తాన్ని ముట్టజెప్పి కాపీలు అందజేసేదానికి ప్రయత్నాలు కొనసాగిస్తు న్నారు. ప్రైవేట్ స్కూల్ వారు ర్యాంకుల కోసం పలు రకాల అక్రమాలకు పాల్పడుతున్నారనీ గవర్నమెంట్ స్కూల్లో చదువుకొన్న ప్రతిభావంతమైన విద్యార్థు లకు అన్యాయం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా విద్యాశాఖ మాస్ కాపీయింగ్ మీద ప్రత్యేక దృష్టి పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి తండ్రులు కోరుకుంటున్నారు.

## సీపీఎస్‌పై కమిటీలు కాకుండా రద్దు చేయండి : ఒంటేరు

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

సిపిఎస్‌పై కమిటీలు వేయకుండా రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులకు బాసటగా నిలవాలని ఉపాధ్యాయ సం ఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల పింఛను పథక పరిశీలన కోసం కేంద్ర ప్రభుత్వం కమిటీ వేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాతపింఛను పథకాన్ని అమలు చేయాల్సిందిగా కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారని, ఉద్యోగుల కోరిక మేరకు ఇప్పటికే పలు రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేసి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే పాత పింఛను పథకాన్ని అమలు చేశారని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో ఉద్యోగులను మభ్యపెట్టడానికి కమిటీలు వేస్తున్నారే కానీ చిత్తశుద్ధితో వాటిని రద్దు చేసే యోచన కనిపించడం లేదన్నారు. ఇప్పటికే సిపిఎస్ రద్దు చేసిన రాష్ట్రాలను ఆర్థిక వెసులుబాటు కల్పించి మిగిలిన రాష్ట్రాల్లో కూడా సిపిఎస్ రద్దు కోసం ప్రోత్సహించాలన్నారు. పాత పింఛను పథకం కంటే సిపిఎస్ వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందని గతంలో కాగ్ కూడా నివేదించిందని, భవిష్యత్తులో దేశంలో అధిక సంఖ్యలో ఉండబోయేది సిపిఎస్ ఉద్యోగులే కనుక వారి భవిష్యత్తు ఆర్థిక భద్రత కోసం పాత పింఛను అమలు చేయాలన్నారు.

## ఖాదర్‌వలీకి పద్మశ్రీ

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరుకు చెందిన డా.ఖాదర్ వలీకి పద్మశ్రీ పురస్కారం వరించింది. సిరిధాన్యాల రాయబారిగా, మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ఖ్యాతి గడించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డా.దూదే కుల ఖాదర్‌వలీ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్క రించి గౌరవంచింది. రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ ద్వారా బుధవారం కర్ణాటక రాష్ట్రం తరుపున పద్మ పురస్కారం అందుకున్న ఖాదర్‌వలీ ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన వారు కావడం జిల్లాకు గర్వకారణం.

## కేంద్ర సమీక్ష కమిటీలో ఉద్యోగ సంఘాలను చేర్చాలి

**కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం కొత్త పింఛను విధానంపై ఏర్పాటు చేసిన సమీక్ష కమిటీలో కేవలం అధికార బృందాన్ని మాత్రమే సభ్యులుగా తీసుకోవడాన్ని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్ బాబు, కడప జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రామసుబ్బయ్య, సీవీ ప్రసాద్, అన్నమయ్య తప్పు పట్టారు. కేంద్ర ప్రభుత్వం నిజంగా కొత్త పింఛను విధానంలో మార్పులు చేర్పులు తీసుకురావాలని ఉంటే బాధిత సీపీఎస్ సంఘాలను, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను సదరు కమిటీలో సభ్యులుగా చేర్చాలని డిమాండ్ చేశారు. కొత్త కమిటీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునే విధంగా ఉందన్నారు. ఉద్యోగులకు జీవన భద్రత ఉండాలంటే కేవలం పాత పింఛను విధానంతోనే సాధ్యం అని తెలిపారు. దీనికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచిస్తే ఏ కమిటీ అవసరం లేదన్నారు. పాత పింఛను విధానం అమలే ఉద్యోగ, సంఘాల అంతిమ నిర్ణయం అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సీపీఎస్ జమలను తిరిగి ఇవ్వమని అన్నా కూడా కొత్త పింఛను విధానాన్ని రద్దు చేయడాన్ని కేంద్రం గుర్తించాలని కోరారు. కొత్త సమీక్ష కమిటీకి కాల పరిమితి నిర్దేశించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. సదరు కమిటీ మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని సవరించే దిశలో కేంద్రం ప్రయత్నం చేయాలని సూచించారు. లేనిచో దేశ వ్యాప్తంగా సీపీఎస్ రద్దు ఉద్యమం ఉదృతం కాక తప్పదన్నారు. దీని ఫలితం రాబోయే ఎన్నికల్లో ప్రభావం చూపించక తప్పదని తెలిపారు.

## క్రీస్తు ప్రభువు చేసిన త్యాగమే గుడ్‌ఫ్రైడే సందేశం

**లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**

పునరుత్థానం పండగ పురస్కరించుకొని మండలంలోని సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి మిస్సా చర్చి, లూథరన్ చర్చి, చింతకుంటపల్లి మద్దిరేవుల చర్చి, దప్పేపల్లె చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన చర్చి ఫాదర్ రాజశేఖర్ ఆయా చర్చిలలో ఫాదర్లు ప్రార్థనలు నిర్వహించారు. సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి నందు రెవరెండ్ ఫాదర్ విజయమోహన్ రెడ్డి ఏసుప్రభువు జీవిత చరిత్ర ఆయన ప్రజల కోసం శిలువ మోసిన త్యాగం గురించి వివరించారు. ఈనెల అంతా ఉపవాసాలు చేసిన క్రైస్తవ సోదరులు ప్రార్థనలు చేసి ఉపవాసాలు వదులుతారని తెలిపారు. అనంతరం భక్తిశ్రద్ధ లతో, ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. రెవరెండ్ ఫాదర్ విజయమోహన్‌రెడ్డి సిలువను మోసి సిలువ మార్గాన్ని ప్రారంభించారు. అనంతరం కరుణామయుడైన ఏసు ప్రభువు జీవితం త్యాగానికి చిహ్నమని మానవాళి పట్ల ప్రేమ, శత్రువులపై కనికరం, నిస్సహాయుల పట్ల కరుణ, దయ మానవాలి పట్ల క్రీస్తు చేసిన త్యాగమే గుడ్‌ఫ్రైడే అని ఫాదర్ విజయమోహన్‌రెడ్డి భక్తులకు ప్రభువు సందేశం శాంతి మార్గాలు గురించి వివరించారు. అనంతరం పేరు పేరునా ప్రార్తనలు చేసి ఉపవాసం ఉన్న భక్తులకు మజ్జి, అన్నదానం నిర్వహించారు.

# ప్రజా అవసరాల కోసం ప్రజలతో మమేకం

### నేటి నుండి జగనన్న నీవే మా భవిష్యత్తు కార్యక్రమం

### – ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి

**బద్వేలు, ఏప్రిల్ 07 ప్రభాతవార్త :**



ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్మాత్మకంగా చేపట్టిన "జగనన్న నీవే మా భవిష్యత్తు" అనే కార్యక్రమానికి నేటి నుండి శ్రీకారం చుడుతున్నామని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి అన్నారు. ఈ నెల 7వ తేదీ నుండి 20వ తేదీ వరకూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు కార్యక్రమం చేపడుతున్నామని, ఇందులో భాగంగా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ సచివాలయ పరిధిలో మొదటి రోజు 25 నుండి 30 కుటుంబాలను కలిసి వారితో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన విధానం, నేడు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న విధానాల గురించి వివరిస్తూ వారితో మాట్లాడి వారి అభిప్రాయాలను తీసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. 288 మంది సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచనలు జారీ చేశారు. నియోజకవర్గ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు 96 సచివాలయాలలోని ఒక్కొక్క సచివాలయానికి చెందిన ముగ్గురు కన్వీనర్లు, కార్యకర్తలు 14 రోజుల పాటు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. 14 వేల మంది గృహ సారథులు ఉండగా వీరిలో 3 వేల మంది గృహ సారథులను నియమించుకొని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్ళి విజయవంతమయ్యేలా చూసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఈ 4 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెట రమణమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు రాచపూడి సాయికృష్ణ, యర్రగొల్ల గోపాలస్వామి, కన్వీనర్ యద్దారెడ్డి, ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ సుందరరామి రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, రమణారెడ్డి, సింగసాని శివయ్య, సింగమల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుడిదిన్నెల విందులో రాముడు గంటా నరహరి

**రాయచోటి, ఏప్రిల్ 7ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎర్రగుడి దిన్నెలలో మారెమ్మ తల్లి దగ్గర ఇచ్చిన విందులో రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి గంట నరహరి రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు. శుక్రవారం రాంప్రసాద్‌రెడ్డి బంధువులు ఏర్పాటు చేసిన విందుకు గంట నరహరి అనుచరులు, రాంప్రసాద్‌రెడ్డి అనుచరులు విష్ణువర్ధన్‌రెడ్డి, కొ ండారెడ్డి, ఆంజనేయరెడ్డి, మదన రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామం చేయండి - ఆరోగ్యంగా ఉండండి

### – డిఎంహెచ్‌వో కొండయ్య

**రాయచోటి టౌన్, ఏప్రిల్ 7ప్రభాతవార్త:**



ఆరోగ్యమే మహాభాగ్యం వ్యాయామం చేయండి ఆరోగ్యంగా ఉండండని అన్నమయ్య జిల్లా డిఎంహెచ్‌వో కొండయ్య అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏరియా ఆసుపత్రి నుంచి నేతాజీ సర్కిల్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏరియా ఆసుపత్రి నుంచి నేతాజి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రతిరోజు నడక ఆరోగ్యానికి మంచిదని తెల్లబియ్యం మానండి ముడి బియ్యం వాడండి జంక్ ఫుడ్ నుండి ఇంటి ఫుడ్ వాడండి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యానికి మించిన సంపద లేదని ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రనతి రోజు నడక స్విమ్మింగ్, జాగింగ్, యోగా వంటి ఏదో ఒక వ్యాయమం చేయాలన్నారు. బిసి హెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జంక్ ఫుడ్ తగ్గించాలని, పాలిష్ పట్టిన బియ్యం, గోధుమ పిండి తగ్గించి తృణ ధాన్యాలు ఎక్కువగా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, డిప్యూటి మాస్ మీడియా అధికారి దేవ శిరోమణి, హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు, రాజగోపాల్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నారాయణ, రామకృష్ణ యాదవ్, సూపర్వైజర్లు, వెంకటేశ ్వర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో ఘనంగా రాహుకాల పూజలు

**రాయచోటి టౌన్, ఏప్రిల్ 7ప్రభాతవార్త:**



పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయన కమిటీ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్య స్వాములు, శ్రీ భద్రకాళి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈసందర్భంగా రాహుకాల పూజల విశిష్టత గురించి అర్చకులు, భక్తులకు తెలియజేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

**రాయచోటి టౌన్, ఏప్రిల్7ప్రభాతవార్త:**



రాయచోటి మండలం గొర్ల ముదివేడు పంచాయతీ చెర్లోపల్లెలో వెలసిన శ్రీ సీతారాముల కళ్యాణం భక్తుల మధ్య వైభవంగా జరిగింది. శుక్రవారం ఉదయం గణపతిపూజ, నవ గ్రహారాధన, శ్రీ సీతారాముల అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ భయ్యారెడ్డి, శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం ఛైర్‌పర్సన్ విజయమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ దశరథరామిరెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహణ ఆలయ కోశాధికారి ఎం. సుధాకర్‌రెడ్డి పాల్గొనా ్నరు. అన్నదానం చింతం విశ ్వనాథరెడ్డి, శివారెడ్డి రథోత్సవం, చింతం రాజారెడ్డి, ఇతర సామాగ్రి శివారెడ్డి కళ్యాణం, ప్రతాప్‌రెడ్డి, చింతం శ్రీనివాస్‌రెడ్డిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ ్స రమేష్, రవి, శంకర్‌రెడ్డి, వెంకటశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మిశెట్టిపల్లెలో జగనన్నే మా భవిష్యత్తు

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



జగనన్నే మా భవిష ్యత్తు అనే కార్యక్రమాన్ని రైల్వేకోడూరు శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మండలంలోని తిమ్మిశెట్టిపల్లె గ్రామం నందు ఇంటింటికి ముఖ్యమంత్రి చిత్రపటాన్ని అతికించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినవి, చెప్పనవి హామీలను దాదాపు 95 శాతం అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైసిపి కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఇంటింటికి ఏదోక రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ పథకాలు అందుబాటులో అందరికి అందుతున్నాయని ప్రజల్లో సంతోషాన్ని చూస్తున్నామని అన్నారు. చివరిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు కార ్యక్రమం ద్వారా ఎంతమందికి ప్రభుత్వ పథకాలు అందాయి, ఎంతమందికి ఏమి అవసరమో ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు పట్టణంలో మొదటగా తిమ్మిశెట్టిపల్లె నందు ప్రారంభించామని అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటిని ప్రజలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, కన్వీనర్ సుధాకర్‌రాజు, సర ్పంచ్‌లు దార్ల చంద్ర శేఖర్, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, శెట్టిగుంట ఎంపిటిసి షఫీ, వైఎస్ కరిముల్లా, మార్కెట్‌కమిటి ఛైర్మన్ సుబ్బరామరాజు, విపిఆర్‌కండ్రిక సొసైటి ఛైర్మ న్ సుదర్శన్‌రాజు, ఉప్పరపల్లె సర్పంచ్ ఆనాల కవితాచెంగల్‌రెడ్డి, వెంకటరెడ్డిపల్లె సర్పంచ్ నాయిని హరిక్రిష్ణారెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, సిద్ధ య్య, కరిముల్లా, రవూఫ్‌తో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు

## శ్రీ మారమ్మతల్లి ఆలయంలో మండలాభిషేక పూజలు

**చిట్వేలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



చిట్వేలి గ్రామంలోని బ్రాహ్మణవీధిలో వెలసిన శ్రీ మారమ్మతల్లి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠగావించి మండలం పూర్తయిన సందర్భంగా శుక్రవారం కీ.శే. రంగారెడ్డి కుమారులు చౌడవరం వెంకటనరసయ్యరెడ్డి, చౌడవరం సురేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో మండలాభిషేకం పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం పూర్ణాహుతి, చండీహోమం, 108 కలిశాలతో విశేష పూజలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు, గ్రామ ప్రజలు పెద్దఎత్తున కుంకుమార్చనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమిళనాడు వాస్తవ్యులు అమ్మవారికి అలంకరణ వస్తువులను వితరణగా అందించారు. నిర్వాహకులు భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సతీష్‌శర్మ, మణికంఠశర్మ, అరవిందశర్మ, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు

### మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

**నందలూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



నందలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వైద్యసిబ్బందితో ఆరోగ్య అవగాహన సదస్సు, ఆరోగ్య ర్యాలీ నిర్వహించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు అందరికి ఆరోగ్యం అనే నినాదంతో వైద్యసిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి నందలూరు మండలాన్ని రాష్ట్రస్థాయిలో మొదటి వరుసలో నిలపాలని కోరారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ ద్వారా ప్రజలకు ఇళ్లవద్దే మెరుగైన వైద్యసేవలు, పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ నారాయణ, సూపర్‌వైజర్ హిమశంకరి, లక్ష్మయ్య, సుబ్బయ్య, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఆదేశాలతో గడప గడపకు మేడా, ఆకేపాటి

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాజంపేట నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు శుక్రవారం ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని పెద్దకారంపల్లె, ములక్కాయలపల్లె, రాజంపేట మున్సిపాలిటి పరిధిలోని నారపురెడ్డిపల్లె, ఉస్మాన్‌నగర్, ఎర్రబల్లెలో ఇంటింటికి వెళ్లి జగన్ ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు జగన్ హయాంలో చేసిన పనులను పరిశీలించి అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కూండ్ల వెంకటరమణారెడ్డి, కళావతి, పిండిబోయిన రాముయాదవ్, చప్పిడి రఘు, పెద్దకారంపల్లె ఎంపిటిసి ఎ.వరదరాజు, ఉపసర్పంచ్ వెంకటరాజు, రఘురామరాజు, రాజశేఖర్‌రాజు, డాక్టర్ శివకుమార్, నాయకులు పెంచలయ్య, రామ్మోహ న్‌నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, వాలంటీర్‌లు, గృహసారథులు, కన్వీనర్‌లు పాల్గొన్నారు.

## ముగిసిన గంగమ్మ జాతర

**గాలివీడు, ఏప్రిల్ 7ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని పవిత్ర కుశావతి నదీన వెలసిన శ్రీ ఆసర్ల గంగమ్మ జాతర ఘనంగా ముసిగింది. శుక్రవారం వేకువ జామున పెద్ద ఎత్తున బాణాసంచాతో సర్వాంగ సుందరంగా అలంకరించిన చాందినీ బండ్లు, అమ్మవారి ఆలయం చుట్టూ గావించిన ప్రదక్షిణలు భక్తులకు కనువిందు చేశాయి. ఉదయం మహిళలు మొక్కులు చెల్లించుకునేందుకు బోనాలను శిరస్సుపై ఉంచి అమ్మవారి ఎదుట బారులు తీశారు. జాతరలో పెద్ద గొడుగు, కోలాటం, ఆర్కెస్ట్రా, చక్కభజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడం గమనార్హం. సాయంకాలం యశోధుని కథతో జాతర సంపూర్ణంగా ముగిసింది అమ్మవారిని పలువురు ప్రజాప్రతినిధులు దర్శించుకోగా లక్కిరెడ్డిపల్లిల సిఐ వరప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువతో ఆయనను సత్కరించారు.

## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**వేంపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :**

చింతలమడుగుపల్లెలోని సచివాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతిసాయి మాట్లాడుతూ తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో యోగా మెడిటేషన్ నిర్వహించినట్లు తెలిపారు. వేసవికాలంలో సులభంగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలను తినాలని తెలిపారు. ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటరత్నం, షాకీర్, సూపర్‌వైజరు వెంకటలక్ష్మి, ఏఎన్ఎం ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మునుపెన్నడూ లేని సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యం

### మా నమ్మకం నువ్వే జగన్న కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్‌లు

**చిట్వేలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



గతంలో ఎన్ని ప్రభుత్వాలు అధికారంలో ఉన్ననూ ఎన్నడూ లేని సంక్షేమ పథకాలు అర్హుల ఇంటివద్దనే అందించడం వైసిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని చిట్వేలి మండలం రాజుకుంట గ్రామ సచివాలయ కన్వీనర్ల మాదినేని కనకరాజు, నానబాల నారాయణలు అన్నారు. ఈ పథకాలను ప్రజలందరికీ అందించడంలో ఎమ్మెల్యే కొరముట్ల, మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, నాయకులు, అధికారుల పాత్ర ఘనసీయమైందన్నారు. ఈ మేరకు శుక్రవారం రాజుకుంట గ్రామంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండల సచివాలయ కన్వీనర్ మోసాటి చెంగల్‌రాయుడుతో కలిసి ప్రారంభించి ఇంటింటికి కరపత్రాలను పంచారు. ఇంటిలోని కుటుంబ సభ్యులతో తమ కుటుంబానికి సమకూరిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 4 సంవత్సరాల వ్యవధిలో ప్రతి కుటుంబంలోను ఆర్థికంగా చేయూత కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మరోమారు అవకాశం ఇవ్వాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, వైసిపి నాయకులు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

## 17వ పిఆర్సీని వెంటనే ప్రకటించాలి

### – పిఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య

**రాయచోటి టౌన్, ఏప్రిల్ 7ప్రభాతవార్త:**




12వ పిఆర్సీ ఇని వెంటనే ప్రకటించాలని పిఆర్‌సియు రాష్ట్ర అధ్యక్షులు మిట్ట కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్యజిల్లా పిఆర్టీయు కార్యవర్గ సమావేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాయచోటి నందు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పిఆర్టీయు సంఘ నిర్మాణంలో భాగంగా మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులదే క్రియాశీలక పాత్ర అన్నారు. మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంఘంలో ఉన్న ఉపాధ్యాయులందరి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందినప్పుడే సంఘం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు గత పిఆర్సీ అరియర్స్ ప్రస్తుతం ఇవ్వాల్సిన డిఏలను వెంటనే ప్రకటించాలన్నారు. బదిలీలపై ఉన ్న కోర్టు కేసులను వెంటనే పరిష్కరించి బదిలీలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు నాయకులు ఫణీ ంద్ర, రోశయ్య, యువరాజనాయుడు, వేణుగోపాల్, నరసింహారెడ్డి, రామాంజనేయులు, ఉమామహేశ ్వరరావు, విశ ్వనాథ్, రామచంద్ర, పిచ్చిరెడ్డి, అన్ని మండల వాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిరుతలు సంచరిస్తున్నాయి... ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### – సీసీ కెమెరాకు చిక్కిన చిరుతలు – ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్

**సిద్దవటం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



సిద్దవటం అటవీశాఖ పరిధిలోని లంకమల అడవి ప్రాంతంలోకి ఎవరూ ఒంటరిగా వెళ్లవద్దని చిరుతలు సంచరిస్తూ ఉన్నాయని సీసీ కెమెరాల కంట పడ్డాయని కావునా కడప–బద్వేలు రహదారిలో ద్విచక్ర వాహనదారులు ఒంటరిగా వెళ్లవద్దని ప్రజలు, ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రసాద్ విలేకరులకు తెలిపారు. సిద్దవటం లంకమల అడవుల్లోకి ఒంటరిగా కట్టెలు కొట్టుకునేందుకు జీవాలు మేపుకునేందుకు వెళ్లరాదని సూచించారు. బద్వేలు రహదారిలో మాకు చెక్‌పోస్టు రెండు ఉన్నాయని మీకు ఏమైనా రోడ్డు పక్కన చిరుతలు కనబడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేసు మాట్లాడుతూ వాహనదారులు మీ వేగాన్ని తగ్గించుకొని వెళ్లాని కొంత మంది వాహనదారులు ఇచ్చిన సమాచారం మేరకు చిరుతలు సంచరిస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని గమనించి అడవుల్లో ఒంటరిగా వెళ్లవద్దని ముఖ్యంగా సిద్దవటం లంకమల అడవుల్లో ప్రత్యేక టీంలు , మా అధికారుల ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేశామని వాహనదారులకు ఏమైనా చిరుతలు రోడ్డు మార్గాన కనబడితే వెంటనే తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు సూచనలతో రాయచోటిలో టీడీపీ జెండా ఎగరేస్తాం..

**సంబేపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:**



తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలు పాటించి రాయచోటి నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని సంబేపల్లె మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులో జరిగిన ఫోర్ జోన్ టీడీపీ సమీక్ష సమావేశానికి రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన టీడీపీ నాయకులు తరలివెళ్లారు. అక్కడ జరిగిన సమావేశంలో పాల్గొని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని వినడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌ఛార్జి మల్లు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో జరిగిన సమావేశం విజయవంతం కావడంతో వైసీపీ నాయకులకు గుండెల్లో రైల్లు పరుగెడుతున్నాయన్నారు. 35 శాసనసభ నియోజకవర్గాల్లో బాదుడే బాదుడు, ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాలలో కుప్పం మొదటి స్థానంలో ఉందన్నారు. మరోసారి టీడీపీ అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబునాయుడును మళ్లీ సీఎం చేసుకుంటామని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో వేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ స్థాయిలో అన్ని మండలాల కన్నా సంబేపల్లె మండలంలో టీడీపీ అత్యధిక మెజార్టీ దిశగా కృషి చేస్తామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించి టీడీపీ విజయానికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు చిన్నరెడ్డి యాదవ్, రంగారెడ్డి, దేవపట్ల భయ్యారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, వేణుగోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం కూడా ముఖ్యమే

### పేదరికాన్ని గుర్తించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### – జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 07 ప్రభాతవార్త :**



అంబేద్కర్ గురుకుల పాఠశాలను జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ చదివే విద్యార్థులతో సమావేశమై విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. విద్యార్థులందరూ రెగ్యులర్ పాఠ్య పుస్తకాలే కాకుండా సమాజం గురించి, సమాజంలో జరిగే సంఘటనల గురించి, పేదరికం గురించి, చివరిగా తల్లిదండ్రుల గురించి తెలుసుకోవడం ఎంతైనా ముఖ్యం అన్నారు. అదే విధంగా సమాజంలో ఎదుర్కొనే ప్రతి అవమానాన్ని పాజిటివ్‌గా తీసుకొని ఉన్నత లక్ష్యంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో ఉన్నత స్థానం చేరుకోవడానికి చదువుతో పాటు ఆట పాటలు, మాటలు, నైపుణ్యం సంపాదించాలని, ప్రతి ఓటమిని విజయానికి నాందిగా భావించి విజయం కోసం ప్రయత్నించాలని తెలియజేశారు. విజయం సాధించే వరకూ ప్రయత్నాన్ని ఆపకుండా పోరాటం చేయాలని, అదే విధంగా ప్రతి విద్యార్థి సున్నితమైన మనస్తత్వాన్ని విడనాడి లక్ష్య సాధన కోసం కృషి చేయాలని విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. అదే విధంగా ప్రతి విద్యార్థి నివాసం ఉండే గ్రామంలోని ప్రజలకు, తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తెచ్చే విధంగా మొదటి లక్ష్యం ఉండాలని, రెండో లక్ష్యంగా ప్రతి విద్యార్థి చదువుకున్న పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యే రోజులు రావాలని, మీరే చేసే సంతకం ఒక ఆటోగ్రాఫ్ కావాలని, అటువంటి ఉన్నత లక్ష్యంతోటి గొప్ప స్థానాలకు చేరుకోవాలని, తద్వారా మీ తల్లిదండ్రులకు పేదరికం పోవాలన్నా, సమాజంలో మంచి గుర్తింపు రావాలన్నా, గౌరవ ప్రదమైన స్థానం దక్కాలన్నా చదువు ఒక్కటే ప్రధాన మార్గం అని, చదువుకు మించిన ఆస్థి మరొకటి లేదని, అటువంటి చదువు కోసం, జ్ఞానం కోసం పోటీపడాలని విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. బద్దెన కళాపీఠం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువు కన్నా సంస్కారం ముఖ్యం అని, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు పొందుటకు నీతి శతక పద్యాలు, శ్లోకాలు చదివి ఉన్నత మార్గం చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు వనజ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ ఆదిచెన్నకేశవ స్వామి రథోత్సవం

### స్వామివారిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 07 ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె గ్రామంలో వెలసిన శ్రీ ఆదిచెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం దేవాదాయ శాఖ ఈవో శివయ్య మరియు ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డితో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే స్వామివారికి వివిధ రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం నుండి కన్నుల పండువగా వేలాది మంది భక్తుల మధ్య స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. రథోత్సవం వెంబడి వివిధ రకాల ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. స్వామివారికి అడుగడుగునా భక్తులు మంచినీరు వారపోసి కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. ప్రత్యేక ఉభయదాతలుగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, డా॥ రవికుమార్ రెడ్డి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువా, పూలమాలలతో వారిని సత్కరించారు. అనంతరం వృషభరాజములచే బండ లాగుడు పోటీలు నిర్వహించి, పోటీలలో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగా చెన్నకృష్ణా రెడ్డి, శివరామి రెడ్డి, సానపురెడ్డి మనోహర్ రెడ్డి, కౌన్సిలర్ రామ్మోహన్, వాకమళ్ళ నారాయణ రెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు

**వేంపల్లె, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అని వేంపల్లె మండల వైకాపా కన్వీనరు కె.చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు అన్నారు. శుక్రవారం వేంపల్లె ఆరవ సచివాలయంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా సచివాలయ కన్వీనర్లకు, గృహ సారధులకు జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, బాబాషరీఫ్, వార్డు సభ్యులు సునీల్, బండల షుకూర్, బికారి, సురేంద్ర, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## రమేష్‌కుమార్‌రెడ్డి పనితీరు అద్భుతం

### – మెచ్చుకున్న చంద్రబాబు నాయుడు – ద్వితీయ స్థానంలో రాయచోటి

**రాయచోటి, ఏప్రిల్ 7ప్రభాతవార్త:**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రవేశపెట్టిన పలు కార్యక్రమాలను పార్టీ ఆదేశాల మేరకు రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్ అహర్నిశలు కష్టపడి దిగ్విజయంగా అద్భుతంగా పనిచేసి జోన్–4లో ద్వితీయ స్థానంలో నిలిచారు. నెల్లూరు జిల్లాలో శుక్రవారం జరిగిన జోన్–4తెలుగుదేశం పార్టీ సమీక్ష సమావేశంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రమేష్‌రెడ్డి పనితీరు చాలా అద్భుతంగా ఉందని రమేష్‌కుమార్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. రమేష్‌కుమార్‌రెడ్డి లాగా అందరూ ఇన్‌ఛార్జిలు పనిచేయాలని ఆదేశించారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను రమేష్‌కుమార్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తూ ప్రజలతో మమేకమై ముందుకు పోవడం పట్ల చంద్రబాబు అభినందనలు తెలిపారు. పార్టీ సమీక్షా సమావేశంలో రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అవుతారని పేద ప్రజల ఆశయాలు నెరవేరుస్తారన్నారు.

# రాచపల్లె రామాలయ గోపురానికి అర్జున్‌రాజు 'లక్ష' వితరణ

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త**



మండలంలోని సిద్ధులపల్లె రాచపల్లె రామాలయ గాలిగోపురం నిర్మాణానికి తా ళ్లపాక వైకాపా నేత బాలరా జు అర్జున్‌రాజు లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు లక్ష రూపాయల సొమ్మును వైకాపా నేత, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పిసి యోగీశ్వర్‌రెడ్డి చేతులమీదుగా ఆలయ కమిటికి అందజేశారు. అర్జున్‌రాజు రామాలయం నిర్మాణానికి లక్ష రూపాయలు అందజేయడం హర్షణీయమని యోగీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయం అన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజు శేఖర్ రాజు, నూకా మధుసూదన్‌రెడ్డి, బాలరాజు సుమన్, గ్రామ పెద్దలు బలరామ రాజు, సర్పంచ్ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.